Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విజయవాడ | సంపుటి : 14 | సంచిక : 181 | ఆదివారం | నవంబర్ 23, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vijayawada | Vol.No : 14 | Issue No :181 | Sunday | 23 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## లోక కళ్యాణం కోసం సత్యసాయి

# పని చేశారు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- సత్యసాయి సిద్ధాంతానికి అంబాసిడర్లుగా బాబా భక్తులు మారాలి : సీఎం చంద్రబాబు
- మహాసమాధి దర్శనం అనంతరం బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్రపతి, సీఎం, మంత్రి లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి: సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటి ని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కళ్యాణం కోసం బాబా పని చేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలి పారు. పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్స వాలకు ఆమె హాజరయ్యారు. అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్ర బాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ....

2 లో



## జి-20 సదస్సుకు

# మోడీ

జోహన్నెస్‌బర్గ్ (దక్షిణాఫ్రికా) : దక్షిణాఫ్రికా జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న జి-20 సదస్సుకి శనివారం ప్రధాని మోడీ హాజరయ్యారు. నవంబర్ 22-23 తేదీల్లో రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సు కోసం మోడీ శుక్రవారమే అక్కడికి చేరుకున్నారు. విమానశ్రయంలో దిగిన మోడీకి ఘన స్వాగతం లభించింది.కాగా, శుక్రవారం ప్రధాని మోడీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌ను కలిసి ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇరువురూ నేతలు ఆస్ట్రేలియా- భారత్ దేశాల మధ్య సహకార సంబంధాలపై చర్చించుకున్నారు.

## కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యంలో నిర్లక్ష్యంపై సీఎం చంద్రబాబు

# ఆగ్రహం

విధుల్లో నిర్లక్ష్యం చూపిన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు ఆదేశం



ప్రజాభూమి ప్రాఫినిది,అమరావతి :

ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు వరుస సంఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ( GGH )లో జరిగిన ఘటనలో, తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి ప్రాణాలు కోల్పోయారు.

మల్లేశ్వరికి పాంటాప్రోజోల్ అలెర్జీ ఉందని, హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్లోనే నమోదు చేసినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా నవంబర్ 20న మధ్యాహ్నం ౹ా+ విద్యార్థిని పాంటాప్ ఇంజెక్షన్ ఇచ్చారు.

2 లో



## ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్

# మమ్దానీ..

- శశిథరూర్ ఆసక్తికర పోస్టు
- ఎన్నికల సమయంలో పరస్పరం విమర్శించుకున్న ట్రంప్, మమ్దానీ
- ఇటీవల ఇరువురి స్నేహపూర్వక భేటీ
- భారత్‌లోనూ ఇలాంటి ప్రజాస్వామయం పని చేయాలని పేర్కొన్న శశిథరూర్

2 లో..

## మీడియా, రాజకీయ ప్రచారాలు

# తప్పుదారి పట్టిస్తున్నాయి



- సిట్ విచారణకు ఎప్పుడూ సిద్ధమే....
- టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : తిరుమల లడ్డూలో 2019 నుండి 2024 వరకు నకిలీ నెయ్యి వాడారన్న వార్తలను మాజీ టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా ఖండించారు. దాదాపు 20 కోట్ల లడ్డూలు నాణ్యత లేని నెయ్యితో తయారయ్యాయన్న వార్తలు తప్పుడు ప్రచారమే తప్ప నిజం కావన్నారు.ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఏమన్నారంటే...లడ్డూ విషయం పై జరుగుతున్న ౹ాx౹ విచారణకు పూర్తిగా సహకరించామని, విచారణకు ఎప్పుడైనా హాజరుకావడానికి సిద్ధమని తెలిపారు. "శాస్త్రీయ ఆధారాలతో విచారణ జరగాలని, కానీ మీడియా లీకులు, రాజకీయ ప్రచారాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.



## విశాఖ ఉక్కుకు సొంత గనులు

# లేవు


- విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్న వైసీపీ
- మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం : విశాఖ ఉక్కుకు సొంత గనులు లేవని రాష్ట్ర సర్ఫ్ ఎం ఎస్ ఎం ఈ ఎన్ అర్ ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.

2 పేజీలో..

## బంగాళాఖాతంలో

# వాయుగుండం!




ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి: ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడిం చింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది.

దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 01 వరకు రాష్ట్రంలో కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ తెలిపింది.


2 పేజీలో..

## అరటి మార్కెట్ పై

# నిరంతరం పర్యవేక్షణ

రైల్వే వ్యాగన్ల ద్వారా ముంబై, కలకత్తా మార్కెట్లకు తరలించండి

- పత్తి, మొక్కజొన్న రైతుల్ని ఆదుకోవాలని కేంద్రానికి ముఖ్యమంత్రి లేఖ
- ధరల స్థిరీకరణ నిధి ద్వారా మొక్కజొన్న రైతును ఆదుకునేందుకు చర్యలు
- అరటి, పత్తి, మొక్క జొన్న పంటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



ప్రజాభూమి ప్రతినిధి, పుట్టపర్తి :

రాయలసీమలో పండిన అరటిని ముంబై లాంటి మార్కెట్ లకు తరలించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముంబై, కలకత్తా లాంటి ప్రాంతాలకు తరలించి అక్కడి మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. అరటి ధరలు, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్సు నిర్వహించారు.

అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతీ రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర లాంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రాయలసీమలో 40 వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

2 లో



## ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు

# కొత్త చైర్మన్లు

- ఆంధ్రప్రదేశ్‌లో 11 కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ
- వివిధ సామాజిక వర్గాలకు, ప్రాంతాలకు ప్రాధాన్యత
- పలు అభివృద్ధి, సంక్షేమ సంస్థలకు కొత్త సారథులు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త చైర్మన్లను నియమించింది. ఈ మేరకు మొత్తం 11 సంస్థలకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

2 పేజీలో..

## లొంగిపోయిన 37 మంది

# మావోయిస్టులు

- లొంగిపోయిన వారిలో కీలకనేత ఆజాద్, ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు
- మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మావోయిస్టులు

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్: లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీతెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై ప్రభుత్వం రూ.1.41 కోట్ల రివార్డు ప్రకటించింది. లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నారని తెలిపారు.

2 పేజీలో..



## సంపాదకీయం

# సుప్రీం తీర్పు... గవర్నర్ల వ్యవహారం !



పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడుతుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిపడింది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి.అప్పడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది.

అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికాదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోకపోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చని రాజ్యాంగ ధర్మాసనం తన ఏకగ్రీవ తీర్పులో అభిప్రాయపడింది. రాజ్యాంగంలో బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని ఉన్నప్పటికీ దాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి డెడ్‌లైన్ పెట్టేందుకు రాజ్యాంగం ఇచ్చిన అనుమతిగా భావించనక్కరలేదని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించినట్లుగానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది. మొత్తంగా గవర్నర్లకు ఇప్పుడు విచక్షణ ఉందని తేల్చింది. అంటే బిల్లులను ఎంతకాలమైనా పెండింగ్‌లో పెట్టుకునే అవకాశం ఉంది. అయితే అది ఎంతకాలం అన్న చర్చ జరగాలి. లేదా దానికి కూడా పరిమిత కాలం అంటూ ఉండాలి. అప్పడే గవర్నర్ల పెత్తనం అతిగా ఉండదు. తమిళనాడు వ్యవహారం, సుప్రీం తీర్పు నేపథ్యంలో గవర్నర్లకు సంబంధించి తప్పకుండా చర్చచేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ పూనుకోవాలి. ఇలాంటి విషయాల్లో విపక్షపార్టీ సభ్యులు చర్చకు పట్టుబట్టాలి. అప్పుడు సమస్యకు మార్గం దక్కగలదు.

# లోక కళ్యాణం కోసం సత్యసాయి పని చేశారు



'సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహాద్భాగ్యం. మానవ సేవే మాధవ సేవ అని బాబా భావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయి బాబా అగ్రభాగాన ఉన్నారు. చాలామంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. 1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాలి' అని ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.

**సత్యసాయి సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుంది : సీఎం చంద్రబాబు**

లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి... ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. 'ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్లుగా సత్యసాయి బాబా భక్తులు నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు...ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్ లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయి. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్‌ను కలిసిన న్యూయార్క్ మేయర్ మమ్దానీ...



**న్యూఢిల్లీ :** "ప్రజాస్వామ్యం అంటే ఇలాగే ఉండాలి. ఎన్నికల సమయంలో మీ సిద్ధాంతం, భావజాలం కోసం ఎంతవరకైనా పోరాడవచ్చు. కానీ ప్రజల తీర్పు వెలువడిన తర్వాత దేశ ప్రయోజనాల దృష్ట్యా అధికార, ప్రతిపక్షాలు పరస్పరం సహకరించుకోవాలి" అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీ ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో వీరిద్దరు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. ఆ తర్వాత వీరు సామరస్యంగా కలవడం విశేషం. వీరి మధ్య జరిగిన స్నేహపూర్వక సమావేశంపై శశిథరూర్ స్పందించారు.ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్టు చేశారు. ప్రజాస్వామ్యం ఈ విధంగానే పని చేయాలని, ఇలాంటి స్ఫూర్తిని భారతదేశంలో కూడా చూడాలని ఆకాంక్షించారు. ఈ విషయంలో తనవంతు కృషి చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.ఇటీవల శశిథరూర్ కేంద్ర ప్రభుత్వానికి, నరేంద్ర మోదీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. మోదీని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉంది. శశిథరూర్‌కు బీజేపీ భావజాలం నచ్చితే ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేయాలని శశిథరూర్ అభిప్రాయపడ్డారు.

# అరటి మార్కెట్ పై నిరంతరం పర్యవేక్షణ



డిసెంబరు మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేందుకు ఓ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొక్క జొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. మొక్క జొన్న మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈసారి 1.42 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2.04 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్నను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మకంగా కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. అది సత్ఫలితాలు ఇస్తే మొక్క జొన్న కొనుగోళ్లకు సమస్య ఎదురైనప్పుడు దానిని ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

**పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ**

పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజూ తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాగల రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాల్సిందిగా సీఎం అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్లాట్ బుకింగ్ సమస్యను పరిష్కరించిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తేమ శాతం లాంటి సీసీఐ నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సీఎం వారికి సూచించారు.

# లొంగిపోయిన 37 మంది మావోయిస్టులు



మిగిలిన 34 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని ఆయన వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ ఆయుధాలను కూడా అప్పగించారని ఆయన అన్నారు. 37 మందికి తక్షణ సహాయంగా రూ.25 వేల చొప్పున అందజేశామని, ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉందని తెలిపారు. వీరితో పాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపై రూ.1.41 కోట్ల రివార్డు ఉందని, ఆ మొత్తాన్ని వారికే అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే లొంగిపోయిన తెలంగాణ మావోయిస్టులకు ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీని అందజేస్తామని తెలిపారు. మిగిలిన మావోయిస్టులు కూడా త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారని, వీరంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన అన్నారు.

# ఏపీలో మరో 11 కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్లు



రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు వివిధ వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నియామకాలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.

**నియమితులైన ఛైర్మన్ల జాబితా**


**పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్:** కల్యాణం శివశ్రీనివాసరావు
**ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ చైల్డ్ లేబర్:** సత్యనారాయణ రాజు
**ఏపీ అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్:** విక్రమ్
**ఉర్దూ అకాడమీ:** మౌలానా షిబిలీ
**ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్:** రామ్‌ప్రసాద్
**పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా):** మధుబాబు
**స్టేట్ రెడ్డిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ:** శంకర్‌రెడ్డి
**కుర్ని, కరికాలభక్తుల వెల్ఫేర్ కార్పొరేషన్:** మిన్నప్ప
**స్టేట్ షేక్, షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్:** ముక్తియార్
**భట్రాజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్:** వెంకటేశ్వరరాజు
**పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ:** వీరభద్రరావు

వివిధ సామాజిక వర్గాలు, వృత్తులు, ప్రాంతీయ అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నియామకాలు జరిగాయి. పల్నాడు ప్రాంత అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి, అలాగే పలు సామాజిక వర్గాల అభ్యున్నతికి ఈ కార్పొరేషన్లు కీలక పాత్ర పోషించనున్నాయి. నియమితులైన ఛైర్మన్లు వెంటనే బాధ్యతలు స్వీకరించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నియామకాలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన మరింత బలోపేతం అవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

### కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యంలో నిర్లక్ష్యంపై సీఎం చంద్రబాబు

# ఆగ్రహం

దీనివల్ల పేషెంట్‌కు వెంటనే ఫిట్స్, అనంతరం కార్డియాక్ అరెస్ట్ తో రాత్రి 10 గంటల సమయంలో ఆమె మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా కారణమని తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్టోబర్ 2025 తేదీకి గడువు ముగిసిన మందులు నవంబర్ 8న అక్కడ ఆస్పత్రి వర్గాలు ఇవ్వడంతో... వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి సాయం అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.




# బంగాళాఖాతంలో వాయుగుండం!

**రైతులకు కొన్ని ముఖ్య సూచనలు :**

- ప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రైతులు వెంటనే కుప్పలు వేసుకోవాలి.
- పండిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా సురక్షితంగా భద్రపరచుకోవాలి.
- ధాన్యం తడిసి రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలి.
- తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి.

# విశాఖ ఉక్కుకు సొంత గనులు లేవు

శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గత ఐదేళ్లు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం వైసీపీ నేతలు ఏమి చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత విశాఖ ఉక్కు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొని వచ్చిందన్నారు. విశాఖ ఉక్కుకి సొంత గనులు లేవన్నారు. నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో 20 లక్షలు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమలు వస్తున్నాయి త్వరలో భారీగా ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. త్వరలో విజయనగరంలో ఐటీ కంపెనీలు రాబోతున్నాయన్నారు.



# మీడియా, రాజకీయ ప్రచారాలు తప్పుదారి పట్టిస్తున్నాయి



చంద్రబాబు నాయుడే మొదటగా లడ్డూలో జంతువుల కొవ్వు వాడారంటూ నిరాధార ఆరోపణలు చేసిన విషయాన్ని సుబ్బారెడ్డి గుర్తుచేశారు. అప్పుడు సుప్రీం కోర్టును ఆశ్రయించగా, కోర్టు CBI పర్యవేక్షణలో SITను ఏర్పాటు చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ అదే కథను ప్రచారం చేస్తున్నారని అన్నారు. మొదట వెజిటబుల్ ఫ్యాట్ కలిపారు అంటూ ఆరోపణలు చేశారని, తర్వాత జంతువుల కొవ్వు వాడారనే ఆరోపణగా మార్చారని పేర్కొన్నారు. "ఎక్కడైనా ల్యాబ్ నివేదిక ఉందా? సిట్ అధికారికంగా ప్రకటించిందా? లీకుల పేరిట విషప్రచారం ఎందుకని ప్రశ్నించారు. ముందు అనుమానాస్పదంగా గుర్తించిన నాలుగు నెయ్యి ట్యాంకర్లను తిరిగి పంపించామని అధికారులు చెప్పినప్పటికీ, ఇప్పుడు మళ్లీ నెయ్యి ఏ రకంగా తిరిగి వచ్చిందో చెప్పాలన్నారు. తాను ఛైర్మన్‌గా ఉన్న సమయంలో 326 కిలో ధరకు కొనుగోలు చేసిన నెయ్యి నకిలీదని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. "2017–18లో ?276, ?279 ధరలకు కొనుగోలు చేసిన నెయ్యి కూడా అదే లాజిక్ ప్రకారం నకిలీ అవుతుందా? అప్పటి లడ్డూలు కూడా అపవిత్రమా?" అని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేయడం అపరాధమని, భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర అని సుబ్బారెడ్డి అభివర్ణించారు. మీడియా బాధ్యతగా వ్యవహరించి, తప్పుడు ఆరోపణలు చేయొద్దని హితవు పలికారు.

# కవులు రచయితలు కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు

## సాంస్కృతిక కళా సంపదలు భావితరానికి వన్నెతగ్గని వనరులు..

### కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కండి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

కవులు రచయితలు కళాకారులు అందిస్తున్న సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలని భారత సంస్కృతి సాంప్రదాయాలు భావితరానికి తరగని వనరులవంటివని కవులు, రచయితలు, కళాకారులను ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కౌహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను అందించిన సాంస్కృతి రచన కళా సంపదలు భావితరానికి తరగని వనరులలాంటివన్నారు. రచయి తలు కళాకారులు కళలను ఆదరించిన ప్రదేశం ఎప్పటికి ప్రజ్వరిల్లుందన్నారు. ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలు, సాంస్కృతిక కళా సంపదను పరిరక్షించుకుంటూ వాటిని భావితరాలకు అమూల్యమైన వారసత్వ సంపదగా అందించేందుకు కవులు, రచయితలు, కళాకారులు వేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మల్లతీగ సాహిత్య సేవ సంస్థ కవులు రచయితలు కళాకారులు కార్యునిస్టులను ప్రోత్సహించేందుకు కథలు కవితలు కార్యుల పోటీలను నిర్వహించి జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన మల్లెతీగ సాహిత్య సేవ సంస్థ కన్వీనర్ కలిమిశ్రీ ఇతర సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు ముందుకు వచ్చేవారికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయతలు కళాకారులకు పుట్టినిల్లువంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయతలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రప్రంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టిటి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయతలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు బడి ఏలుబడిలలో తెలుగు భాషను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ సందర్భంగా కార్టుల పోటీలలో గెలుపొందిన కార్టూన్ల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలగించాయి. కార్యక్రమంలో ఏపి సృజనాత్మక మరియు సంస్కృతి సమితి సిఇఓ రేగుళ్ళ మల్లికార్జున రావు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, ప్రసిద్ధ రచయిత డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు శ్రీమతి మంజులూరి కృష్ణ కుమారి, కృష్ణా జిల్లా రచయతల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి. వి. పూర్ణచంద్, సాహితీ ఫౌండేషన్ చైర్మన్ చిన్ని నారాయణ రావు, పుట్ట సురేంద్రబాబు కవులు రచయతలు కార్టూనిస్టులు సాంస్కృతిక సాహిత ప్రియులు కళాకారులు పాల్గొన్నారు.



## పులివెందులపై రాజకీయ విమర్శలతో విద్వేషం రేపే ప్రయత్నాలు ఎందుకు?

### నిరాధార ఆరోపణలతో ప్రజల్లో వైషమ్యం సృష్టించకండి: లక్ష్మిరెడ్డి హెచ్చరిక

ప్రజాభూమి తొండూరు:

బి.టెక్ రవి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధమని, పులివెందుల ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నమేనని వైఎస్సార్సీపీ యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు ఎస్. లక్ష్మిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. జగన్‌పై మాట్లాడటానికి పులివెందుల పేరు లాగడం దారుణమని ఆయన పేర్కొన్నారు.ప్రాంతాన్ని అవమానించేలా మాట్లాడే వారికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కే లేదని వ్యాఖ్యానించారు. పులివెందుల మెడికల్ కాలేజీ సీట్లు తగ్గించినప్పుడు ఒక్క మాట కూడా మాట్లాడని వాళ్లు ఇప్పుడు అభివృద్ధి పేరుతో సన్నాసి రాజకీయాలు చేయడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.ప్రజల సమస్యలపై స్పందించాలి – విద్వేషాలు కాదు“మన ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యలపై స్పందించాలి. కానీ ఉద్దేశపూర్వకంగా వైషమ్యాలు రేపే ప్రకటనలు చేయడం ఎట్టి పరిస్థితుల్లో మంచిది కాదు” అని లక్ష్మిరెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి వర్గ సభ్యులు దేవర శ్రీనివాసుల రెడ్డి, బీసీ సెల్ నాయకుడు చల్లా రమేష్, సీనియర్ నాయకులు రామాంజల్ రెడ్డి, గంగిరెడ్డి, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలి..

- ఉద్యోగులతో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్
- కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ..
- సైకిల్ పై విధులకు హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసి కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంపిక చేసిన పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని మిగతా శాఖల ఉద్యోగులు సమిష్టిగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే విధంగా జిల్లా కలెక్టర్ రూపకల్పన చేసిన నేపథ్యంలో, పలు శాఖల ఉద్యోగులను బ్లాక్ లుగా విభజించి తపాలా, జిల్లా పంచాయతీ, ఆర్డీవో, సీపీఓ, ఆర్టీజీఎస్, ఖజానా శాఖల పరిసరాలను శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుండగా, నెలలో ప్రతి శనివారమూ కార్యాలయాల్లో శుభ్రత చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా దశలవారీగా శుభ్రం చేస్తూ కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సామాజిక బాధ్యతగా వ్యవహరించి ప్రతి శనివారం కార్యాలయ విధులకు సైకిల్ లేదా నడక ద్వారా రావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చిన కలెక్టర్ శనివారం ఉదయం యథావిధిగా సైకిల్ పై వచ్చి కార్యాలయ విధులకు హాజరయ్యారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు జీ రమేష్, విద్య శాఖ అధికారులు పివిజే రామారావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది, నగర మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




## పిడీఎస్ వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ

### అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: జేసీ ఇలక్కియ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

అత్యంత ప్రతిష్టాత్మక ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జేసీ ఇలక్కియ హెచ్చరించారు.జేసీ ఇలక్కియ శనివారం కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా తనిఖీలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలపై చర్చించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, రవాణా చేసినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని వివిధ మార్గాల్లో సేకరించి కోళ్ల ఫారాల్లో, చేపల చెరువుల్లో ఉపయోగించడం, రీసైక్లింగ్ చేయడం చట్ట వ్యతిరేక చర్యలని పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు, సహాయ పౌర సరఫరాల అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం నగరంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి జిల్లాస్థాయి వేడుకలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను ఆదివారం రాష్ట్ర వేడుకగా అధికారికంగా నిర్వహిస్తుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి జిల్లాస్థాయి కార్యక్రమమును ఆదివారం సాయంత్రం 05.30 గంటలకు సత్యసాయి సేవా మందిరం, ఆంజనేయస్వామి గుడి వద్ద, ఈడేపల్లి, మచిలీపట్నంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ :

శనివారం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ బురుజుపేటలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో జరిగే మార్గశిర మాసోత్సవములను సాంప్రదాయపద్ధంగా ప్రారంభించారు. అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం అమ్మవారి మండపంలో మార్గశిర మాస పూజను నిర్వహించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే అమ్మవారి వేడుకను ప్రారంభించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు తో పాటు అదనపు ప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి శోభారాణి , ఏఈఓ ఆనంద్ , రాజేంద్ర , ఈ ఈ రమణ , ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దయనీయం

- రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి



ప్రజాభూమి, వేముల

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పులివెందుల నియోజవర్గం, వేముల మండలం బెస్తవారిపల్లె వద్ద అరటి తోటను తులసి రెడ్డి సందర్శించారు .గత సంవత్సరం టన్ను అరటి రూ. 15000 రూపాయలు చొప్పున వ్యాపారస్తులు కొన్నారని, రైతుకు గిట్టుబాటు అయిందని అన్నారు .ఈ సంవత్సరం వ్యాపారస్తులు కొనడం లేదని, అడిగేవారే లేరని, పండిన పంటను ఏం చేయాలో అర్థంకాక రైతులు లబోదిబో అంటున్నారని తులసి రెడ్డి వాపోయారు. అన్ని రకాల పంటల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. చీని, ఉల్లి, పసుపు, మిర్చి, పొగాకు, పూలు ఇలా అన్ని పంటల పరిస్థితి ఇలాగే ఉందన్నారు. ప్రభుత్వం ఇటువంటి పరిస్థితుల్లో జోక్యం చేసుకొని రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర కొరకు రైతు పండించిన ఉత్పత్తులను కొనాలి, కానీ చంద్రబాబు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా ఉందని తులసి రెడ్డి అన్నారు. మాటలు తప్ప చేతలు లేవన్నారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. త్వరలో రైతన్న నీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు పంచ సూత్రాలు బోధిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ముందు రైతు పండించిన పంటను ప్రభుత్వం కొని రైతుకు అంతో ఇంతో ఊరట కలిగించి తర్వాత పంచ సూత్రాలు బోధిస్తే అర్థం ఉంటుందని తులసి రెడ్డి అన్నారు. ప్రభుత్వ వెంటనే జోక్యం చేసుకొని టన్ను అరటి 15 వేల రూపాయలు చొప్పున కొని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథరెడ్డి, రమణ, గంగాధర్, ఉత్తన్న, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహంలో కొత్త వెలుగు

### తొండూరులో విద్యార్థులకు బెడ్‌షీట్ల పంపిణీ! తొండూరు బీసీ బాలుర వసతి గృహంలో సేవా కార్యక్రమం



ప్రజాభూమి తొండూరు:

ప్రభుత్వం అందించిన కొత్త బెడ్‌షీట్లను ఈ రోజు తొండూరు ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలోని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల సౌకర్యం కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్, ట్యూటర్లు మునేశ్వరి, లక్ష్మీనరసమ్మతో పాటు ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది విద్యార్థులు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. కొత్త బెడ్‌షీట్లు అందుకోవడంతో విద్యార్థుల్లో ఆనందం కనిపించింది.

## ఘనంగా హజరత్ మదార్ షావలి గ్రంథం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని బిడ్డాల మిట్టలోని పాపాఘ్ని నది ఒడ్డున వెలిసిన హజరత్ జిందేషా మదార్ షావలి గ్రంథం ఘనంగా జరిగింది. హజరత్ జిందేషా మదార్ షావలి ఉరుసు మహోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన గ్రంథం మహోత్సవం స్థానిక గరుగు వీధిలో ఉన్న పీరా సాహెబ్ ఇంటి నుండి పక్కీర్ల మేళా తాళాలతో గ్రంథం తీసుకొని దర్గాకు చేరుకున్నారు. అనంతరం దర్గా వద్ద చదివింపులు చేసి జిందేషా మదార్ షావలి సమాధికి గ్రంథం పూయడం జరిగింది. అలాగే దర్గా వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ. నరసింహులు కు దర్గా కమిటి ఆధ్వర్యంలో శాలువతో సత్కరించారు. అలాగే శనివారం పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి ఇంటి నుండి జిందేషా మదార్ షావలి జెండాను మెరవణిగా తీసుకొని దర్గాకు చేరుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన వారందరికి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి సభ్యులు పీరా సాహెబ్, ఫయాజ్ బాష, తెలంగాణ వలి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, మదార్, చాంద్ బాషా, షరీఫ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పందుల ను పట్టణానికి దూరంగా తరలించాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పందులను పులివెందుల పట్టణానికి దూరంగా తరలించాలని మున్సిపల్ కమిషనర్ రాముడు పందుల యజమానులకు సూచించారు. పట్టణంలో పందులు బెడద ఎక్కువగా ఉండటం వలన ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వాటిని తరలించేందుకు పందుల నిర్వాహకులు వారం రోజుల్లో వేరే ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పందుల సంచారం ఎక్కువగా ఉండడం వలన ప్రజారో గ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల నుండి,ప్రజా ప్రతినిధుల నుండి అనేక ఫిర్యాదులు అందినందు న పందుల సంచారము ఎక్కువైన యెడల వాటి ద్వారా ప్రజలకు వ్యాధులు వచ్చుటకు అవకాశము ఉన్నందున ప్రజారోగ్య భద్రతను దష్టిలో ఉంచుకొని పందుల యజమానులను పందులను పట్టణము నకు దూరముగా తరలించమని పలుమార్లు తెలి పినా కూడా, పందుల నిర్వాహకులు పందులను తరలించడంలో నిర్లక్ష్యము వహిస్తున్నారని వారం రోజులలో తరలించని యెడల పురపాలక సంఘ ముల చట్టము 1965 లోని సెక్షన్ 255 మేరకు తగు చర్యలు తీసుకొనబడునని ఆయన తెలియ జేశారు. కావున పందుల యజమానులు పురపా లక సంఘము, ప్రజారోగ్యశాఖ ఆదేశములను ధిక్కరించి ప్రజారోగ్యమునకు హాని కలుగ జేయరా దని ఆయన తెలిపారు.

# మహిళల రక్షణ పోలీసుల ముఖ్య ఉద్దేశం

- ప్రతి ఒక్కరూ శక్తి యాప్‌ను కలిగి ఉండాలి
- మహిళ డిఎస్పి యు రవిచంద్ర

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు రవిచంద్ర శక్తి టీం సభ్యులు శక్తి యాప్ యొక్క ఉపయోగాలను గురించి సదస్సును శ్రీ ఆదిత్య కాలేజీ విద్యార్థుల కు అవగాహన నిర్వహించినారు.ఈ సందర్భంగా మహిళా డిఎస్పి రవిచంద్ర మాట్లాడుతూ శక్తి యాప్ ఒక మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర స్పందన మొబైల్ అప్లికేషన్ ,దీనిని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసిందని విద్యార్థులకు వివరించారు.ఇది ముఖ్యంగా మహిళలు మరియు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడింది అని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ను ఉపయోగించిన ఎడల లేదా డయల్ 112 కు సమాచారం అందించిన ఎడల, గస్తీ ద్వారా సమీప శక్తి టీం గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకుని రక్షణ కల్పించబడుతుందని వివరించారు. మహిళా రక్షణపై నమ్మకమైన సాధనం ఈ యాప్ ద్వారా మహిళలు రాత్రి పూట లేదా ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు భద్రత గా భావించవచ్చున్నారు.అవగాహన మరియు శక్తి యాప్ లో మహిళల హక్కులు, చట్టాలు, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ లు మొదలైన సమాచారం లభిస్తుందని తెలిపారు.సైబర్ నేరాలు, హరాస్మెంట్ వంటి వాటి గురించి కూడా అవగాహన పొందవచ్చు.హెల్ప్ లైన్ నెంబర్ లను అందుబాటులో ఉన్నట్లు,112 - ఎమర్జెన్సీ నెంబర్ 181 - మహిళా హెల్ప్ లైన్ వంటి నెంబర్లను నేరుగా యాప్ నుండి కాల్ చేయవచ్చని ఈ సందర్భంగా వివరించారు.




ఫ్రెండ్ ట్రాకింగ్ / సేఫ్టీ షేరింగ్. మీ స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో లైవ్ లొకేషన్ ను పంచుకోవచ్చు వారు మీ ప్రయాణాన్ని గమనించవచ్చున్నారు. శక్తి యాప్ ను ఉపయోగించ వలసిన సందర్భాలు వేధింపులు కిడ్నాప్ ప్రయత్నం గృహ హింస రహదారిలో ఒంటరిగా ప్రయాణం అనుమానాస్పద వ్యక్తుల ప్రవర్తన, శక్తి యాప్ ఒక ఆత్మ విశ్వాసానికి కలిగి ఉంటాడడానికి నిదర్శనం, మహిళలు ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండేందుకు పోలీస్ శాఖ తీసుకున్న అద్భుతమైన చర్య తెలిపారు. ప్రతి మహిళా తమ ఫోన్ లో ఈ యాప్ తప్పనిసరిగా ఉంచుకోవాలి అని ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ నాగమణి ఏలూరు 1 టౌన్ ఎస్ఐ దుర్గా ప్రసాద్ , శక్తి టీం సభ్యులు ఆదిత్య కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి రూ 5 లక్షల 50 వేలు విరాళం



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

గ్రామాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ యువ నేత ఉంగ్రాజవరం యూనిట్ కో ఇంచార్జ్ బాయి రాంప్రసాద్, ఉంగ్రాజవరం గ్రామస్తులు అన్నారు. మండలంలోని పోతునూరు శివారు ఉంగ్రాజవరం గ్రామానికి గ్రామస్తుల సౌకర్యార్థం స్మశాన వాటికలో కర్మకాండలు నిర్వహించుకునేందుకు పోతునూరు గ్రామానికి చెందిన దాత చలసాని శ్రీమన్నారాయణ మూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు చలసాని బాబు 5,50,000 రూపాయలతో గ్రామస్తుల సౌకర్యార్థం స్మశాన వాటికలో భవనాన్ని నిర్మిస్తున్నారని, వారి సహృదయంతో గతంలో కూడా ఉంగ్రాజవరం గ్రామ ఇలవేల్పు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి 50వేల రూపాయల నగదు అందించారని, గ్రామం మీద ఉన్న ప్రేమతో ఇటువంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తలపెట్టిన చలసాని బాబు వారికి ఉంగ్రాజవరం గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాయి రాంప్రసాద్, సున్నా రాంబాబు, కగ్రోతు రవీంద్ర, కనకల సూర్యచంద్రరావు, గరక గంగాధర్ రావు,జరజాపు శ్రీనివాసరావు,ఎన్నింటి పండు, మద్దుల నాగు,గరక సుధాకర్, తదితర గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఏలూరు పీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి.బాల జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

ఆర్.సి.యం విద్యాసంస్థల ద్వారా విద్యా వైద్య సేవా కార్యక్రమాలు చేస్తూ ఆధ్యాత్మిక చింతన అందరు కలిగి ఉండేలా అందరూ సన్మార్గంలో నడిచే విధంగా అందర్నీ మంచి మార్గం వైపు నడిపిస్తున్న దెందులూరు మండలం సోమవారపు పాడు సెయింట్ జాన్స్ బిఇడి విద్యాసంస్థల కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పి ,బాల జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా కనుల పండుగ జరిగాయి. ఈ సందర్భంగా ఏలూరు ఆర్.సి.యం విచార సంస్థల విచారణ గురువు ఫాదర్ పొలిమేర జయరావు, ఫాదర్ ఇమాన్యులు, ఫాదర్ అమాన్ రాజా పలువురు ఫాదర్లు, పలువురు రాజకీయ, విద్య, వైద్య ప్రముఖులు ఫాదర్ పి బాల జన్మదినం సందర్భంగా షాలువలతో, పూల బొకేలతో ఆయనను సత్కరించారు. తదుపరి పుట్టినరోజు కేక్ కట్ చేసి ఫాదర్ బాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు బెయెర్షెబా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జగన్నాధపురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



బెయేర్షెబా మినిస్ట్రీస్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26వ తారీకు నుంచి 30వ తారీకు వరకు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరగబోతున్నయని బెయెర్షెబా మినిస్ట్రీస్ సంస్థల అధినేత, ప్రముఖ దైవజనులు పాస్టర్ సాల్మన్ రాజు తెలిపారు.ఈ వేడుకలను పురస్కరించుకుని 23 వ తారీఖున ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బెయెర్షెబా మినిస్ట్రీస్ అధినేత సాల్మన్ రాజు తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలందరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దైవజనులు పాస్టర్ సాల్మన్ రాజు తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు బెయెర్షెబా క్రిస్టియన్ సంస్థలను ఏర్పాటు చేసి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు పలు సేవా కార్యక్రమాలు విద్య వైద్య తదితర సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నామని బెయెర్షెబా మినిస్ట్రీస్ సంస్థల అధినేత సాల్మన్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను ఆహ్వానించడం జరిగిందని దైవజనులు సాల్మన్ రాజు తెలిపారు.

## తక్కువ మార్కులు వచ్చే విద్యార్థులపై దృష్టి పెట్టాలి

-ఎంఈ ఓ వీరాస్వామీ, శర్మ

ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు



క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ పాలకొల్లు పట్టణ పరిధిలో గల బి ఆర్ ఎం వి మున్సిపల్ హై స్కూల్ నందు క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మళ్ళ వీరస్వామి. శర్మ పర్యవేక్షణలో ఉపాధ్యాయుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ ను గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చే ఏర్పాటు చేయవలసిందిగా. ఎస్ఏ వన్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థిని గుర్తించి వారికి రెమిడీయల్ టీచింగ్ ఇవ్వాల్సిందిగా కోరారు. ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్, సిలబస్ కంప్లీట్ చేయవలసిందిగా, ఉపాధ్యాయులచే మోడల్ లెసన్స్, అభ్యసన సామర్ధ్యాలు సాధించడానికి వ్యూహాలు, అలాగే డిసెంబర్ ఐదో తారీఖున నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్ అత్యంత వైభవంగా నిర్వహించడం, వచ్చేనెల సాధించవలసిన విద్యాసామర్ధ్యాలు గూర్చి, ఒలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు నింపుట, విద్యార్థులకు ఆడియో వీడియోల ద్వారా తగిన నైపుణ్యాల తో విద్యా బోధన చేయాలని, ఎఫ్ ఎల్ ఎన్ వంద రోజులు ప్రోగ్రామ్ ను డిసెంబర్ 6 నుంచి ప్రారంభించి సి.డి గ్రేడ్ విద్యార్థులను ఏ గ్రేడ్ లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ హెచ్ఎం ఝాన్సీ లక్ష్మీబాయి. సెక్రటరీ రాయపూడి భవానీ ప్రసాద్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జడ్పీ కార్యాలయంలో "విజయకేత" పుస్తకాల పంపిణీ కార్యక్రమం

### ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ చేతుల మీదుగా ఏలూరు జిల్లా లో ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి పేద విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుకు లక్ష్యంగా రూపొందించిన "విజయకేత" పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా "విజయకేత" పుస్తకాలు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా రూపొందించబడినవి అని తెలిపారు. గత సంవత్సరం ఈ పుస్తకాల వలన 10వ తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఈ సంవత్సరం కూడా అదే స్థాయి లో విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం జిల్లా పరిషత్ నిధులతో 30,327 పుస్తకాలు పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని నిపుణులైన ఉపాధ్యాయులచే ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకాలు విద్యార్థులకు ఉత్తమ సాధనంగా నిలుస్తాయని అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కృషి చేస్తే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధించగలరని ప్రోత్సహించారు. ఈ పుస్తకాన్ని ఎంతోమంది శ్రమించి విద్యార్థుల కొరకు రూపొందించిన పుస్తకంగా అభివర్ణించారు. ఇప్పటినుంచి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఉడాచైర్మన్ పెద్ది బోయిన వాణి వెంకట శివ ప్రసాద్, మండల పరిషత్ అధ్యక్షులు పెనుమత్స శ్రీనివాసరాజు. విద్యాశాఖ అధికారులు వెంకట లక్ష్మమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 2026 దేవస్థానం క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం స్వామివారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ శనివారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదగా ఎమ్మెల్యే నివాసం వద్ద కేలండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్తానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కమిలి లక్ష్మీ, దన్నే అశోక్ కుమార్, దేవస్తానం ఉప ప్రధాన అర్చక, మారేపల్లి సీతారామాంజనేయ చార్యులు, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి పి. తారకేశ్వరరావు పాల్గొన్నారు.

## గోపన్న పాలెం గ్రంథాలయ స్థలం చలసాని కుటుంబానిదే

### హైకోర్టు స్పష్టీకరణ

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



గత ఎన్నో సంవత్సరాలుగా దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలోని ఉన్న గ్రంథాలయ స్థలం భవనంపై ఉన్న వివాదానికి తెర పడింది. గోపన్న పాలెం గ్రామానికి చెందిన భూస్వామి రైతు చలసాని ఆంజనేయులు తన గోపన్న పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలందరి సౌకర్యార్థం గోపన్న పాలెం గ్రామానికి చెందిన రైతు తన సొంత భూమిలో సొంతభవనాన్ని నిర్మించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి తన సొంత నగదుతో నిర్వహణ చేశారు. తనంతరం చలసాని ఆంజనేయులు కాలం చేయడంతో దాని నిర్వహణ జరగలేదు. దాంతో గ్రంథాలయ భవనం మూతబడింది. అయితే ఆ భూమి వారసుడైన ఆంజనేయులు వారి కుమారుడు చలసాని శ్రీధర్ 2017 సంవత్సరంలో తన తండ్రి భూమి వారసత్వ ప్రకారం తనదేనని తాను అక్కడ ఫ్యాక్టరీ కట్టి గ్రామస్తులకు యువతకు ఉద్యోగాలు ఇప్పించాలని ఉద్దేశంతో ఫ్యాక్టరీ నిర్మాణం పనులు ప్రారంభించే సమయంలో అప్పటి తాసిల్దార్ ఈ భూమి గ్రంథాలయం కు చెందిందని పనులను నిలుపుదల చేశారు. దీంతో ఆ భూమి వారసుడు చలసాని శ్రీధర్ కోర్టును ఆశ్రయించారు. కొంతమంది రాజకీయంగా ఆ భూమి గ్రంథాలయానికి చెందిన భూమి అని నిరసనలు తెలిపిన వారసుడు మాత్రం హైకోర్టును ఆశ్రయించగా గౌరవ హైకోర్టు రికార్డులన్నింటిని స్పష్టంగా పరిశీలించి ఈ భూమికి సంబంధించి ఎలాంటి కాగితాలు గ్రంథాలయానికి గాని ప్రభుత్వానికి గాని చెందినట్టుగా ఒక్క కాగితం కూడా లేదని ఈ భూమి పూర్తిగా చలసాని శ్రీధర్ తండ్రి చలసాని ఆంజనేయులుకు చెందిన భూమిగానే ఉందని ఈ భూమి చలసాని ఆంజనేయులు వారికే చెందుతుందని నిర్ధారిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిందని గోపన్నపాలెం గ్రామానికి చెందిన ఆంజనేయులు వారి కుమారుడు చలసాని శ్రీధర్ హైకోర్టు ఉత్తర్వులను చూపిస్తూ మీడియా సమావేశంలో తెలిపారు.

## ఎమ్మెల్యే తో లక్కవరం హైస్కూల్ విద్యార్థినిలు

### జాతీయ చిత్రలేఖన పోటీలకు ఎంపికైన జాహ్నవికి అభినందనలు తెలిపిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం



థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ఆధ్వర్యంలో ఉత్తమ విద్యుత్తు సామర్థ్యం అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైన కాసరపు జాహ్నవిని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ వారి క్యాంపు కార్యాలయంలో అభినందించి వారికి ఆర్థిక సహాయం చేశారు జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లోని జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కాసరపు జాహ్నవి ద్వితీయ బహుమతిని గెలుచుకుని ఢిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీలకు ఎంపిక కావడంతో లక్కవరం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దుర్గారావు విద్యార్థిని డ్రాయింగ్ లో సాధిస్తున్న ఘనతను ఎమ్మెల్యేకు వివరించారు అలాగే 2019 లో జడ్పీ హైస్కూల్లో చదువుకుంటున్న విద్యార్థిని బాసి సంధ్యకు చదువుకోవడానికి ప్రస్తుత చింతలపూడి ఎమ్మెల్యే మిషన్ హెూప్ ద్వారా ఎంతో మందిని ఆదుకుంటూ అదే సమయంలో లక్కవరం గ్రామానికి చెందిన సంధ్యకు ఆన్లైన్ ద్వారా అమెరికా నుంచి ఆన్లైన్ ద్వారా వారి కుటుంబానికి ఐదు వందలు రూపాయలు సహాయం చేయడం జరిగింది అప్పుడు చేసిన సహాయం ఇప్పటికి గుర్తు పెట్టుకుని ఇప్పుడు డ్రాయింగ్ పోటీలో నెంబర్ వన్ స్థానంలో ఉన్న విద్యార్థిని శాసనసభ్యులను కలుసుకొని మీరు నాకు 2019లో చేసిన సహాయం అక్కడితో ఆగిపోకుండా మరింత ఉన్నత స్థాయి చదువులు చదువుకోవడానికి ఉపయోగించుకున్నానని శాసనసభ్యులు దగ్గర ఆనందాన్ని వ్యక్తం చేసింది వెంటనే స్పందించిన శాసనసభ్యులు విద్యార్థినిలకు మరింత ప్రోత్సాహం ప్రకటిస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ మనోహర్ ఎమ్మెల్యే చిత్రపటాన్ని డ్రాయింగ్ వేసి ఎమ్మెల్యేకు బహుకరించారు.

డ్రాయింగ్ లో ఘనత సాధిస్తున్న విద్యార్థులకు మరోసారి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఎస్ఎంసి చైర్మన్ దల్లి దుర్గారెడ్డి తో పాటు టిడిపి సోషల్ మీడియా కొదమ వెంకటేశ్వరవు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి

### బాల్య వివాహలపై వంద రోజులు క్యాంపెనింగ్ కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

శనివారం నాడు స్థానిక పవర్ పేట శాసన సభ్యుల వారికార్యాలయం నందు ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల వ్యతిరేకంగా జరుగుచున్న 100 రోజుల క్యాంపెయిన్ ప్రోగ్రాం లో భాగంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసిన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెపల్లి తిరపతి మరియు సి ఎస్ డబ్ల్యు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం బాపిరాజుగూడెంకు చెందిన వెలమాటి శ్రీనివాసరావు, శ్రీమతి కవిత దంపతుల కుమారుడు వెంకట సాయి కిరణ్ వివాహము టీ.నర్సాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామానికి చెందిన వెలిచేటి రాజు, సంధ్యారాణి దంపతుల కుమార్తె వినూత్న సాయితో శనివారం రాత్రి జంగారెడ్డిగూడెం ఆలపాటి గంగాభవాని ఫంక్షన్ హాల్ నందు వైభవంగా జరిగింది. ఈ



వివాహానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తరపున ఆయన కార్యాలయ ప్రతినిధులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, "మహేష్ అన్న పెళ్లికానుక" బహుమతులను అందజేశారు.

### రైతన్న నీకోసం కార్యక్రమంపై వ్యవసాయ శాఖ అధికారులతో
# సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు వ్యవసాయ శాఖ అధికారులతో రైతన్న నీకోసం కార్యక్రమం పై జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సమీక్ష సమావేశం నిర్వహించారు నవంబర్ 24 నుంచి 29వ తారీకు వరకు ఆరు రోజులు అన్ని గ్రామాల్లో పూర్తిగా రైతుల కుటుంబాలని కలిసి వారి యొక్క వ్యవసాయ విధానాలు పాటించవలసిన మెరుగైన పద్ధతులపై సమీక్ష నిర్వహించి వారికి ప్రభుత్వ నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు దిగుబడి రావడానికి అభ్యుదయ వ్యవసాయం చేయడానికి కావలసిన సూచనలు చేస వారి సమస్యల్ని తెలుసుకొని నమోదు చేసి ఉన్నతాధికారికి నివేదించే ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పెద్దాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు దైవకుమార్ కోరుకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు శశిబిందు నియోజకవర్గ 4 మండలాల వ్యవసాయ అధికారులు, జగ్గంపేట ఉద్యాన శాఖ అధికారిని ఉద్యాన శాఖ అధికారిని పాల్గొన్నారు. రోజుకి 90 వ్యవసాయ కుటుంబాలను ప్రతి గ్రామాల్లోనూ కలిసి ఆరు రోజులు ఆ విధంగా 540 వ్యవసాయ కుటుంబాలను ఆ గ్రామంలో పూర్తిగా వ్యవసాయ చర్చ జరిపి ఆ నివేదికలను యాప్లో పంపించి వారికి కావాల్సిన వసతులు ఇతర సహాయాన్ని నమోదు చేసుకుని దానిపై నివేదిక తయారు చేయాలి మూడో తేదీన ఈ విధంగా సేకరించిన గ్రామ వివరాలతో సమీక్ష నిర్వహించి సంగ్రాహక నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు రైతు సేవ కేంద్రం అధికారి నివేదించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్ని గ్రామాలకు 4 మండలాల్లో జరిగేవి ప్రతిరోజు సమీక్షిస్తానని దానికి తగ్గట్టుగా వ్యవసాయ శాఖతోపాటు ఉద్యాన శాఖ పశుసంవర్ధక శాఖ శరికల్చర్ అధికారులు అందరూ పాల్గొని రైతులకు సత్ఫలితాలు వచ్చే విధంగా సహాయపడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీనుమణిబాబు, నాలుగు మండలాల అగ్రికల్చర్ ఆఫీసర్స్, ఎస్ నరసింహ, శ్రీలక్ష్మి, సుధా మాధురి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రపురం గ్రామం లో సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠికి ముస్తాబయిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం.



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఈనెల 26వ తారీఖున జరగబోయే సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి కి రాజరాజేశ్వరి సమేత చంద్రమౌళి స్వామి ఆలయం లో గల శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ముస్తాబవుతుంది. రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకలు జరగనున్నాయ్.సుబ్రహ్మణ్యేశ్వర షష్టికి సంబంధించి ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఆలయం కమిటీ. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఈనెల 26వ తారీఖున జరగబోయే సుబ్రహ్మణ్యేశ్వర షష్టికి ఎంతో విశిష్టత కలిగిన రామచంద్రపురం సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకునేందుకు జగ్గంపేట నియోజకవర్గం నలుమూలల నుంచి భక్తులు వేలాదిమంది వస్తారని, వారికి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అని తెలియ చేశారు. అలాగే ప్రతిరోజు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో హెూమాలు, అభిషేకాలు, కళ్యాణాలు జరుగుతాయని తెలియజేయడం జరి గింది. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నారు అన్నారు.



## నిజాయితీ చాటుకున్న బాలుడు.

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట నియోజక వర్గం తాళ్లూరు గ్రామం. నిత్యం జనసమర్దంతో రోడ్లపై జన సంచారం. ఈరోజు తాళ్లూరు గ్రామానికి చెందిన కిలాడి శ్రీను, రత్నం ల కుమారుడు పండు ,కి తాళ్లూరులో ఒక పర్సు రోడ్డు మీద దొరికింది ఆ పర్సు లో 7,200/- నగదు, ఒక ఆధార్ కార్డు ఉండడం గమనించి ఆ పర్సు ఎవరిదో కనుక్కోవాలని గ్రామ పెద్దలకు తెలియజేయగా ఆ పర్సులో ఉన్న ఆధార్ కార్డు రంగంపేట కు చెందిన బొడెం ఆనంతలక్ష్మి దిగా గుర్తించి రంగంపేట లో ఇండియన్ గ్యాస్ కంపెనీ యజమాని శీను కి తెలియజేయడం జరిగింది ఆయన వెంటనే స్పందించి . ఆ పర్సు పోగొట్టుకున్న వారికి పర్సు తాళ్లూరులో దొరికిన విషయం తెలియజేసారు. వారు వచ్చి ఆ పర్సు బాలుడి నుండి తీసుకొని బాలుడి నిజాయితీని కొనియాడారు. గ్రామంలో పలువురు బాలుడి సమయస్ఫూర్తిని,నిజాయితీని మెచ్చుకున్నారు.

## వైద్యవిద్య,వైద్యం ప్రయివేటు పరం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

### ఒమ్మి రఘురామ్

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట.



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట అక్షర కళాశాలలో కోటి సంతకాల కార్యక్రమం జగ్గంపేట అక్షర జూనియర్ కాలేజీలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల పరిశీలకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ బై పి సి గ్రూపు చదువుతున్న మీరందరి కళ డాక్టర్ అవ్వాలని ఆ కల వైద్య కళాశాలు ప్రభుత్వ పరంలో ఉన్నప్పుడే నిరుపేద విద్యార్థులు డాక్టర్లు కాగలుగుతారన్నారు.వై యస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు వైద్యవిద్య,వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి స్వాతంత్రం వచ్చి నప్పటి నుండి 13 ప్రభుత్వ కళాశాలు ఉంటే కొత్తగా 17 మెడికల్ కళాశాలు తీసుకువస్తే ఈ కూటమి ప్రభుత్వం విద్యను వ్యాపారం చేసి సొంత మనుషులకు ప్రభుత్వ ఆస్తులు దోచిపెడుతుందని అన్నారు.కళాశాలలు పెరిగి సీట్స్ పెరిగితే 2 నుండి 2.5 లక్షలతోనే నిరుపేదలు చదువుకోవచ్చని,లేని పక్షంలో 2 నుండి 5 కోట్లతో డబ్బు ఉన్న వారికి తప్ప వైద్య విద్య పేదలకు అందుబాటులో ఉండదన్నారు. ప్రభుత్వ కళాశాలలో భారత రాజ్యాంగం ఆర్టికల్ 14,21,47 ప్రకారం వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండి అందరికీ అందుబాటులో ఉండాలని కానీ ఇప్పుడు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాలకు భంగం కలుగుతున్నప్పుడు రాజ్యాంగభద్ద పదవిలో ఉన్న గౌరవ గవర్నర్ గారికి ఆర్టికల్ 350 ప్రకారం విన్నవించుకోవడం మనకున్న హక్కు అని అందులో భాగంగా జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మీరందరు కూడా గవర్నర్‌కి స్వచ్ఛందంగా సంతకాలు చేసి జి ఓ ని నిలుపుదల చేయాలని కోరాలన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారు. గవర్నర్ ఆయనకున్న రాజ్యాంగ కల్పించిన 163,166 ఆర్టికల్స్ ప్రకారం జి ఓ ను నిలుపుడ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరా విద్యాలయాల యాజమాన్యం, సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులతో పాటు జగ్గంపేట వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి జయరాజ్,నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు,కొట్టు శివ రామకృష్ణ,దత్తి శ్రీనివాసు,బట్టిన శ్రీను,కేతగిరి రఘు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ చొరవతో స్వదేశానికి రాక

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



దుబాయ్ దేశము నందు నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయిన ఉప్పలగుప్తం మండలం పెద్ద గాథవిల్లి కు చెందిన ఎం. మంగాదేవి ఇబ్బందులు ఎదుర్కొం టుందని, ఆమె కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ డా. ఆర్ మహేష్ కుమార్ ఆశ్రయించగా, వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కేంద్రాన్ని ఆదేశించగా కేసీఎం సిబ్బంది బాధితురాలితో మరియు సంబంధిత ఏజెంట్ తో సంప్రదింపులు జరిపి ఆమెను క్షేమంగా ఇండియాకు చేర్చడం జరిగిందని నోడల్ అధికారి కే. మాధవి మేనేజర్ జి.రమేష్ లు తెలిపారు. స్థానికంగా సరైన ఉపాధి అవకాశాలు లభించక కుటుంబాలను విదేశాలకు వెళ్లి పోషించుదలుచుకునేవారు విదేశా లకు వెళ్లి స్థిరపడాలని ఆలోచనతో ఇరుగుపొరుగు వారి సలహా మేరకు దుబాయ్ వెళ్లాలని నిర్ణయించుకున్న మంగాదేవి ఒక నకిలీ ఏజెంట్ చెప్పిన మాటలతో మోసపోయిందని 11 మే 2025 న దుబాయ్ వెళ్లిందని అక్కడ 3 నెలల 15 రోజులు ఒక ఇంటిలో పనికి కుదిర్చారని అక్కడ ఆ ఇంటి యజమాని చాలా ఇబ్బంది పెడుతూ, ఒత్తిడి చేస్తూ ఉండేదన్న విషయాన్ని ఏజెంట్ దృష్టికి తీసుకు రాగా ఆయన అటు ఇటు తిప్పుతూ ఆ ఇంటికి, ఈ ఇంటికి అని చాలా ఇబ్బందులు పెట్టారని, చాలా రోజులు హవాలా ఆఫీస్ లోనే భోజనం కూడా పెట్టేవారు కాదని ఈ క్రమంలో ఆరోగ్యం చెడిపోయి చాలా ఇబ్బందులు గురి అవుతున్న సందర్భంలో మా కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వారు వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ద్వారా ఏజెంట్ తో సంప్రధింపులు జరిపి ఇండియా రప్పించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కేంద్రం తీసుకున్న చొరవ సహాయక చర్యల వలన ఎం. మంగాదేవి ఇంటికి చేరుకుం దన్నారు.. ఈ సాయంతో ఆమె జీవితం క్షేమంగామారిందన్నారు. ప్రయాణం మరియు ఉద్యోగాలు సద్వినియోగం కావాలంటే నకిలీ ఏజెంట్లతో జాగ్రత్తగా ఉండాలని, అధికారిక చానల్స్ ద్వారా మా త్రమె విదేశాలకు వెళ్లేవారు సంప్రదింపులు జరపాలని సూచించారు.

## చాగంటి ప్రవచన కార్యక్రమంలో ఆంధ్ర సేవ రత్న గ్రహీత కరాటం ప్రవీణ్



ప్రజాభూమి భూమి ప్రతినిధి-అమలాపురం

జడ్పీ హైస్కూల్లో చాగంటి ప్రవచన కార్యక్రమం జిల్లా పరిషత్ హై స్కూల్ 150 సంవత్సరాల వేడుకలు సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక జ్ఞాన పదపద గేయాలను ప్రదర్శించారు. పూర్వ విద్యార్థులు కలుసుకుని ఆహ్లాదంగా గడిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మంత్రి వాసంశెట్టి, సుభాష్ తండ్రి సత్యం, చినబాబు .ఆంధ్ర సేవరత్న గ్రహీత కరాటం ప్రవీణ్ డాక్టర్ శ్రీ రామచంద్ర .దగ్గర మూర్తి జడ్పీ చైర్మన్ వేణుగోపాల రావు ఎమ్మెల్సీ ఇజ్రాయిల్. రామకృష్ణారావు ఎంపీపీ భాగ్యలక్ష్మి బోనం కనకయ్య తదితరులు సర్పంచ్లు నక్క అరుణ రేలంగి దుర్గారావు చొల్లంగి అప్పాజీ కుడిపూడి త్రినాథ్ వేణుగోపాలరావు బాలనాగు స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాణి బుజ్జి సీతమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం

- సీతయమ్మ ఈ ప్రాంత ప్రజల కోసం చేసే సేవలు చిరస్మరణీయమైనవి..
- ఆమె త్యాగాలు తరతరాలు ఆదర్శంగా నిలుస్తాయి.
- కత్తిపూడి శ్రీ రాజా బహుదూర్ మహారాణి బుచ్చి సీతమ్మ 19వ వర్ధంతి ఘనంగా వేడుక...



ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

శంఖవరం మండలం కత్తిపూడి సత్రంలో శ్రీ రాజా బహదూర్ మహారాణి బుచ్చి సీతయ్యమ్మ వారి 190వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహారాణి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. సత్రం పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన వస్త్రదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. అనంతరం పేదలకు స్వయంగా తమ చేతుల మీదుగా వస్త్రాలు అందజేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఇంత మహెూన్నతమైన మహారాణి బుచ్చి సీతయ్యమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని. రాజా బహదూర్ కుటుంబ సభ్యులు మన ప్రాంత ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయ మైనవి. వారి సేవా త్యాగాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయి అని అన్నారు.కార్య క్రమంలో పాలకమండలి చైర్మన్ సభ్యులు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడరన్ హ్యుమానిటీ క్లబ్ 41వ యూనిట్ చైర్మన్‌గా కృష్ణా ఎంపోరియం నానాజీ.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ భావనతో త్వరలో ప్రారంభించనున్న మోడరన్ హ్యుమానిటీ క్లబ్ ఆవిష్కరణలో భాగంగా శనివారం కాకినాడకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, కృష్ణా ఎంపోరియం అధినేత నానాజీని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మోడరన్ హ్యుమానిటీ క్లబ్‌కి సంబంధించిన ప్రతిపాదనను నానాజీకి, జి. వి. రావు వివరించారు. హ్యుమానిటీ క్లబ్ యూనిట్ చైర్మన్ గా ఆయనను జి. వి. రావు సాదరంగా ఆహ్వానించారు. తన ప్రతిపాదనకు నానాజీ సానుకూలంగా స్పందించినట్లు జి. వి. రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మరింత విస్తృతం చేస్తూ ప్రణాళికబద్ధంగా ముందుకు అడుగులు వేస్తున్నట్లు జి. వి. రావు పేర్కొన్నారు. “ఆకలి లేని సమాజం” అనే ఆశయ సాధనతో తాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి మోడరన్ శ్రేయోభిలాషుల నుండి విశేష స్పందన వస్తుందని జి.వి.రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అమలాపురం రచ్చబండలో కోటి సంతకాల సేకరణ

### మాజీ ఎంపీ చింతా అనురాధ

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో, అమలాపురం పట్టణంలోని 21,22,23,24, 25 వార్డులకు సంబంధించి జరిగిన కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అమలాపురం నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ రెడ్డి సత్య నాగేంద్రమణి. సంసాని నాని.చెల్లుబోయిన శ్రీను వంటెద్దు వెంకన్న నాయుడు.కుడుపూడి భరత్ భూషణ్. ఉండ్రు బాబ్జీ.నాని రాజు. గొవ్వాల రాజేష్ .సరెళ్ళ రామకృష్ణ దొంగ నాగ సుధ. ఈతకోట శ్రవణ్. కొల్లటి దుర్గా బాయి .కల్వకొలను ఉమా బద్దాజి .చిట్టూరి పెదబాబు. దొంగ చిన్న భరణి బాబు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమా నులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం ద్వారా లబ్ది పొందండి..
## ఏలేశ్వరం టీ డి పి మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామ సచివాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై అవగాహనా సదర్స్ శనివారం జరిగింది. లింగంపర్తి లో జరిగే కొత్త పనులను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏలేశ్వరం టీడీపీ మండల అధ్యక్షుడు జ్యోతుల పెద్ద బాబు పిలుపు నిచ్చారు. ఈ పనుల పై ఈకేవైసీ నిర్వహించాలని ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావేశంలో గ్రామ సర్పంచ్ యార్లగడ్డ చంద్రలేఖ రాజాచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్ ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటీ ఈశ్వరుడు సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కల లక్ష్మణరావు సచివాలయ కార్యదర్శి సిబ్బంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లి నాగరాజు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### పరస్పర సహకారంతో
# ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయాలి

### కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-రాజోలు



నవంబర్ 26వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ పర్యటన రాజోలు నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం భద్రతా చర్యలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు శనివారం పర్యటన ఏర్పాట్లపై స్థానిక లింగోలు సత్యనారాయణ విజయలక్ష్మి కళ్యాణ వేదిక నందు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్ ఇమేజ్ ఉన్న ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ క్యాడర్, అభిమానులు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. స్టార్ ఇమేజ్ కలిగిన పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వస్తున్నారని అభిమానులు పార్టీ క్యాడర్ వారు సంయమనం పాటిస్తూ పర్యటనలు విజయవంతంగావించాలన్నారు. శివకోడు సభా ప్రాంగణము వద్ద సుమారు పదివేల మంది పాల్గొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పల్లె పండుగ 2.0 కార్య క్రమం కావున కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా శంకుస్థాపన కార్యక్రమాల శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమాలు సజావుగా నిర్వహించేలా సభాస్థలి వద్ద అన్ని ఏర్పాట్లు చేప ట్టాలన్నారు. స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం విచ్చేస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు పరస్పర సహకారంతో పర్యటన విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ వారు నిర్దేశించిన విధులు బాధ్యతలను సమర్థవంతంగా చేపట్టి పర్యటన దిగ్విజయం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లా డుతూ పర్యటన ఆద్యంతం పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ అంశాలలో అప్రమత్తంగా వ్యవహరించేలా చర్యలు గైకొనడం జరుగుతుందని అదేవిధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేని రీతిలో బందో బస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఆర్డీవో మాధవి స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
ఆదివారం 23 నవంబర్ 2025

# సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు రాష్ట్రపతి -ఉపరాష్ట్రపతులకు ఘన స్వాగతం పలికిన మంత్రి సత్య కుమార్

### శతజయంతి వేడుకల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి లతో కలిసి పాల్గొనడం ఎంతో గౌరవప్రదం: మంత్రి సత్య కుమార్

### శతజయంతి వేడుకలు ప్రతిష్ఠతను సంతరించుకున్నాయి: మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజా భూమి, ధర్మవరం



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొనడానికి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము , ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రత్యేక విమానాల ద్వారా పుట్టపర్తికి విచ్చేశారు. పుట్టపర్తి సత్యసాయి విమానాశ్రయంలో జరిగిన



స్వాగత కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, అలాగే రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుష్పగుచ్చాలు అందిస్తూ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు ఘన స్వాగతం పలికారు. తరువాత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి, మంత్రులు తదితరులు సమేతంగా ప్రశాంతి నిలయానికి చేరుకొని సాయికుల్వంత హాల్లో భగవాన్ శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించారు. శతజయంతి వేడుకల సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాయిభక్తుల రాకతో పుట్టపర్తి పరిసరాలు భక్తిమయ వాతావరణంతో మార్మోగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాకతో ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తి మరింత పుణ్యమయంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతితో కలిసి పాల్గొనడం ఎంతో గౌరవంగా ఆనందంగా ఉంది. దేశ విదేశాల నుండి ప్రముఖుల రాకతో పుట్టపర్తిలో కొత్త శోభ, ప్రత్యేక శక్తి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రం శతజయంతి వేడుకల సందర్భంగా చారిత్రాత్మక విశిష్టతను సంతరించుకుంది, అలాగే పుట్టపర్తిలో శతజయంతి కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి రాకతో ఆధ్యాత్మిక ఉత్సవాలు మరింత ప్రతిష్టాత్మకంగా మారాయి అని తెలిపారు.

# పాఠశాలలలో స్థానిక భాషలలో రామాయణ మహాభారతాలను బోధించాలి

**భారతీయ జనతా పార్టీ (బిజెపి) శింగనమల అసెంబ్లీ నియోజకవర్గకో కన్వీనర్ కుందూరు శ్రీనివాసుల రెడ్డి.**

ప్రజాభూమి, పుట్లూరు.



పాఠశాలలలో స్థానిక బాసరలో రామాయణం మహాభారతాలను బోధించాలని మన ప్రధాని గౌరవనీయులైన నరేంద్ర మోడీకి ఒక ఉత్తరము రాయడం జరిగినది. విద్యా విధానం దేశంలోని అన్ని రాష్ట్రాలలోని పాఠశాలల్లో ఆ రాష్ట్రంలోని స్థానిక భాషలో రామాయణం, మహాభారతాలను బోధించాలని,చిన్న పిల్లలకు ఇతిహాసాలు, పురాణాలు బోధించడం వలన,వారు సమాజాములో మంచి,చెడు,న్యాయం,ధర్మం ఇలాంటి విషయాలు క్షుణ్ణంగా తెలుస్తాయి.మొక్కై వంగనిది మానై వంగున అన్న చందంగా,పిల్లలకు చిన్నప్పుడే ఇతిహాసాలు, పురాణాలు బోధించాలి. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు,మన దేశములో 70 శాతము ప్రజలు వ్యవసాయము మీద ఆధారపడి జీవిస్తున్నారు.అలాంటి రైతులకు అవసరమైన నీరు మరియు నిధుల కేటాయింపు చేయాలని విన్నపము.. నీటిపారుదల ప్రాజెక్టులు దేశంలో నీరు లేని కరువు ప్రాంతాలలో అవసరమైన ప్రాజెక్టులు నిర్మించాలని మరియు ప్రత్యేకంగా దేశములో,రెండవ కరువు జిల్లాగా పేరు గాంచిన అనంతపురంలో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు పెట్టుబడి సాయము మరియు నీరు ఉంటే మరేదీ రైతుకు అవసరము లేదు.రైతు బాగుంటే దేశం అంతా బాగుంటుంది.ఒక రైతు వలన కూలీలు,వ్యాపారస్తులు, దళారులు,వ్యాపారాలు జరగాలి అంటే మొత్తము ఆర్థిక వ్యవస్థ రైతు మీద ఆధారపడి ఉంది.కావున ప్రధాన మంత్రి గారు పిల్లలకు ప్రతి రాష్ట్రములో వారి స్థానిక భాషలో ఇతిహాసాలు, పురాణాలు బోధించాలని మరియు రైతులకు కరువు ప్రాంతాలలో ప్రాజెక్టులు నిర్మించాలని ప్రధాన మంత్రి గారు ఈ రెండు విషయాలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మా విన్నపము. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్, మధుసూదన్, ఉత్తమ రెడ్డి, చెన్నారెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, రామ శేఖర్ రెడ్డి, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.


# మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్‌కి మాతృవియోగం

**సంతాపం తెలిపిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి**

ప్రజాభూమి, పుట్లూరు.



మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ మాతృమూర్తి సాకే గంగమ్మ



పార్థివ దేహానికి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతపురం నాయక్‌నగర్‌లోని శైలజానాథ్ నివాసానికి వెళ్లి పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి, ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# బోధనలో విద్యార్థులతో మమేకం కావాలి!-ఉత్సహం నింపిన హెచ్‌ఎం

ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి



ఉపాధ్యాయులు బోధనలో విద్యార్థులతో మమేకం కావాలని అమరాపురం మండలం కె.శివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాలు, క్లస్టర్ చేర్మన్ రామమోహన్ సూచించారు. శనివారం ప్రతి నెల తరహాలోనే స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ కె. శివరం ఉన్నత పాఠశాలలో జరిగింది.



ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ, కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు, ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా బోధన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి ఎంతో ప్రధానమని, వారితో మమేకం అవుతూ బోధన లో నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. కాగా క్లస్టర్ పరిధిలో ఎంటియస్ ఉపాధ్యాయులు అధికంగా ఉన్న నేపథ్యంలో వారికి క్లస్టర్ చేర్మన్ రామమోహన్ విద్యా బోధనలో ఎలాంటి ఒత్తిడిలకు గురి కాకుండా చదవడం, రాయడంతో పాటు గుణింతాలు, కూడిక తీసివేత, గుణకారం, భాగ హారం వంటి వాటిని నేర్పించాల్సిన బాధ్యత ఉండాలి అని తెలిపారు. కాగా క్లస్టర్ మీటింగ్ లలో పాల్గొనే ఉపాధ్యాయులకు భోజన సౌకర్యాలు కల్పిస్తున్న క్లస్టర్ చేర్మెన్ ను అందరూ ప్రశంసిం చారు.

# ప్రత్యేక ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ - 1 ఆధ్వర్యంలో శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని సుబ్బిరెడ్డిపల్లిలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజునాథ్, కళాశాల పరిపాలనాధికారి గంగిరెడ్డి లు మాట్లాడుతూ, గత 1969 సెప్టెంబర్ 24న మహాత్మా గాంధీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ అనే ప్రారంభమైనట్లు తెలిపారు. గ్రామంలో ప్రత్యేక శిబిరం ఈ నెల 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు గ్రామంలోని ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు సామాజిక రుగ్మతలపై చైతన్యం తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని, ఎన్‌ఎస్‌ఎస్ ఆవశ్యకతను గురించి వివరించారు. చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతన్న, సుబ్బిరెడ్డిపల్లి సర్పంచ్ హనుమంతరాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.నాగేంద్ర, జి. ప్రకాష్, ఎస్.పార్థసారథి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన సునీత
- పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- సీఎం చంద్రబాబుతో భేటి, మంత్రి లోకేష్ తో భోజనం





ప్రజా భూమి, ధర్మవరం

శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. శనివారం జరిగిన వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లు పాల్గొన్నారు. ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే సునీత కూటమి నాయకులతో కలసి స్వాగతం పలికారు. ఆ తర్వాత సహచర ఎమ్మెల్యేలు, నేతలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటి అయ్యారు. అనంతరం బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా పూర్ణచంద్ర



ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత తోటి ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. అక్కడి నుంచి ఎయిర్ పోర్టుకు చేరుకుని మంత్రి నారా లోకేష్ తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బాబా శత జయంతి వేడుకల్లో రాష్ట్రపతి, ముఖ్యమంత్రితో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు రాకతో పుట్టపర్తిలో ఒక కొత్తశోభ కనిపిస్తోందన్నారు. సత్యసాయి బాబా ఉన్న రోజులు మళ్లీ గుర్తుకొస్తున్నాయన్నారు. ఆ మహనీయుని శత జయంతి వేడుకల్లో పాల్గొనే అదృష్టం తనకు దక్కిందని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# ఉపకారాగారాన్ని తనిఖీ చేసిన న్యాయాధికారి

### -ఖైదీల్లో మార్పు రావాలని సూచనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఉపకారాగారాన్ని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలో ఉన్న ఖైదీల వివరాలు, ఎప్పటి నుండి ఉంటున్నారు, ఎలాంటి నేరాలు చేసి ఉపకారాగారానికి వచ్చారు అన్న వివరాలను ఉపకారాగార అధికారి హనుమప్పతో అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా న్యాయాధికారి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు రావడం వల్ల కుటుంబ గౌరవ మర్యాదలు దెబ్బతింటాయన్నారు. అదే విధంగా ఆయా కుటుంబాలను సమాజంలో కూడా చిన్న చూపు చూడబడతారని తెలిపారు. దీనికి తోడు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందని తెలిపారు. చేసిన తప్పులే మళ్ళీ చేసి జైళ్లకు రావడం వల్ల పోలీసు రికార్డుల్లో శాశ్వత నేరగాళ్లుగా ఉంటారని తెలిపారు. ఉప కారాగారం నుండి మార్పు మొదలు కావాలని సూచించారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపకారాగారంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని న్యాయమూర్తి సూచించారు. బెయిల్ మంజూరైన తర్వాత జామీన్ దారులను ఏర్పాటు చేసుకునే బాధ్యత మీ మీదే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజశేఖర్, నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా భక్తుడికి ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన శ్రీ భగవాన్ సత్యసాయి బాబా భక్తులు పూజారి నాగన్న ను శనివారం సువర్ణ భారతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా 40 ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పూజారి నాగన్నను కళాశాలల చైర్మన్ నీలకంఠారెడ్డి సన్మానించారు. భగవాన్ సత్యసాయిబాబా స్ఫూర్తితో నాగన్న మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ గంగప్పకు డాక్టరేట్

### -శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఉపాధ్యాయులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండల విద్యాశాఖాధికారి ఏహెచ్ గంగప్ప కు డాక్టరేట్ లభించింది. తెలుగు



భాష, సంస్కృతి కార్యకలాపాలపై ఆయన అందించిన సేవలకు గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం తమిళనాడులోని ఊటీలో ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎంఈఓ గంగప్పకు డాక్టరేట్ ను అందించారు. కళలలపై ఆసక్తి, డిగ్రీలలోనే మిమిక్రీ ఆర్టిస్టుగా గుర్తింపు, దుర్యోధన, కర్ణ, భీమ, శకుని ఏకపాత్రాభినయం చేశారు. దాదాపు నాలుగు భాషల్లో తెలుగు, కన్నడ, హిందీ, తమిళ్ భాషలలో పాటలు పాడుతూ ప్యారడీ పాటలు కూడా రాశారు. ఆయన సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ద్వారా డాక్టర్ గోపికన్నన్, ప్రభు రాజేంద్రన్, అన్నపూర్ణ సతపతి, కన్నడ డైరెక్టర్ అశ్వత్త బెల్గేరే చేతుల మీదు డాక్టరేట్ ను ఎంఈఓ అందుకున్నారు. కాగా ఇటీవల విజయవాడలో తెలుగు మాధురి. గుర్రం జాషువా అవార్డులను కూడా ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 ప్రసన్నలక్ష్మీ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# గుత్తిలో వైఎస్సార్‌ఎస్ యు ఆధ్వర్యంలో కోటిసంతకాల ప్రజా ఉద్యమం

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ యత్నానికి వ్యతిరేకంగా శనివారం వై ఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గుత్తి పట్టణంలోని మహాత్మా జూనియర్ కళాశాలలో కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ యత్నానికి వ్యతిరేకంగా కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులతో సంతకాలను సేకరించారు. అనంతరం వైఎస్సార్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీయాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో సంస్కరణలను అమలులోకి తెచ్చారన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించారన్నారు. అందులో 7 కళాశాలల భవన నిర్మాణాలు పూర్తయి తరగతుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మిగిలిన కళాశాలల భవనాల నిర్మాణాలు ఆయా దశల్లో ఉన్నాయన్నారు. వీటిని పూర్తి చేసి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాల్సిన కూటమి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేసేందుకు పూనుకుందన్నారు. ఇందుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాలు పంచుకుంటోందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ యత్నాన్ని విరమించుకోకపోతే విద్యార్థుల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎస్ యు నాయకులు ఇమ్రాన్, నజీర్, గౌస్, షేక్షావలి, అజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలు ఉపసంహరించుకోవాలి

### -సప్తగిరి కళాశాలలో కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించుకునే వరకు వైకాపా ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగుతాయని వైయస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు మనోజ్ జూలియట్,



వైకాపా యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కదిరీష్ పేర్కొన్నారు. శనివారం హిందూపురం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చర్యలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలను ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంలో నిర్వహిస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం సమంజసం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలన్నింటిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత 18 నెలలుగా తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల వైద్య విద్యను వ్యాపారమయం చేసి కార్పొరేట్ కబంధహస్తాల్లోకి పెడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేమని జాతీయ మెడికల్ కౌన్సిల్‌కి లేఖ రాయడం వల్ల 2024 -25 విద్యా సంవత్సరంలో 1800 మెడికల్ సీట్లు రాష్ట్రంలో పేద విద్యార్థులు కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. మెడికల్ కళాశాల భూముల్ని 66 సంవత్సరాలకు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకిస్తున్నారు. అదే విధంగా రాష్ట్రంలో విశాఖలో గూగుల్ కంపెనీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రాయితీ ఇచ్చి ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్నారు, అయితే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వహించడానికి నిధులు లేవని చెప్పడం దుర్మార్గమన్నారు. ఈ నిర్ణయాలు సరైనవి కాదని, తక్షణమే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైయస్సార్ యువజన విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు జిల్లా ఆర్థికకార్యదర్శి సుబ్రహ్మణ్యంకు ఘనసన్మానం
## నిబద్ధతగల సంఘ నాయకుడు సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల :
నిబద్ధత,క్రమశిక్షణ,పట్టుదల మెండుగా కలిగి,ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే జిల్లా ఆర్థికకార్యదర్శి యు.సుబ్రమణ్యం అభినందనీయుడని ఎస్టియు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ఎస్టియు నూతన జిల్లాఆర్థికకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యు.సుబ్రమణ్యం అభినందన సన్మానకార్యక్రమం ఎస్టియు కాశినాయన మండలశాఖ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఎస్టీయూ భవన్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ కాశినాయన మండలంలోనే కాకుండా, పోరుమామిళ్ల ప్రాంతంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషి చేస్తూ.సంఘ పురోభివృద్ధికి పాటుపడుతున్న సుబ్రహ్మణ్యంను జిల్లా,రాష్ట్రనాయకులు గుర్తించి జిల్లా ఆర్థికకార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషించదగ్గ పరిణామం అన్నారు. రీజియన్ కు కేంద్రమైన పోరుమామిళ్లలో మూడంతస్తుల ఎస్టీయూ భవన్ నిర్మాణంలో సుబ్రహ్మణ్యం చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా,సమస్యను తనదిగా భావించి పరిష్కరించడంలో తనదైన ప్రత్యేకశైలి సుబ్రమణ్యం సొంతమన్నారు. మండల విద్యాశాఖాధికారులు ఎస్.మహమ్మద్ షఫీ,ఓ.నిర్మల మాట్లాడుతూ సంఘ నాయకుని గానే కాకుండా ఒక మంచి ఉపాధ్యాయుడుగా పనిచేసే గ్రామాలలోని పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తూ గ్రామస్తులతో మమేకం కావడంలో సుబ్రహ్మణ్యం చూపుతున్న




చొరవ అభినందనీయమన్నారు. మండలంలోని ఉపాధ్యాయులను తన కుటుంబ సభ్యులుగా భావించి అన్ని విషయాలలోనూ వారికి అండగా నిలబడతాడన్నారు. తదనంతరం పోరుమామిళ్ల రీజియన్ నాయకులు, బద్వేలు రీజియన్ నాయకులు,రీజియన్ పరిధిలోని కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల నాలుగు మండలశాఖల నాయకులు, ఉపాధ్యాయులు,మిత్రులు సుబ్రహ్మణ్యంను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి,ఆయన సేవలను కొనియాడారు.

# శశిభూషణ్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి

ప్రజాభూమి, పులివెందుల
శశిభూషణ్ రెడ్డి బిసి లకు క్షమాపణ చెప్పాలి లేకపోతే బిసి లంతా ఏకమై నీ ఇంటి ముందు ధర్నా చేస్తాం ,చెత్త నాయాలా అని ఒక బిసి ప్రజా ప్రతినిధిని ప్రథమ పౌరుడిని ఉద్దేశించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదు అని వైయస్ఆర్సీ పీ చెందిన బీసీ నాయకులు అన్నారు. శనివారం వారి విలేకరులతో మాట్లాడుతూ సాక్షాత్తు బీజేపీ మంత్రి నిర్మలా సీతారామన్



భర్త పరకాల ప్రభాకర్ మీ పార్టీ గెలుపు గురించి దుమ్మెత్తి పోస్తున్నారు , దానికి సమాధానం చెప్పగలవా అని వారు ప్రశ్నిం చారు.ఆదినారాయణ రెడ్డి పులివెందుల వాళ్ల గురించి చులకనగా మాట్లాడినప్పుడు నీ ఆక్రోశం ఆవేశం ఏమైపోయింది ,బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకుడిని అని గొప్పలు చెప్పుకొనే నువ్వు పులివెందుల ప్రాంతం కోసం ఏం చేశావో చెప్పగల వా?.అవినాష్ రెడ్డి సౌమ్యుడు కాకపోయి ఉంటే అధికారంలో ఉన్న బీజేపీ ఎందుకు అరెస్ట్ చేయలే దు .అవినాష్ రెడ్డి సౌమ్యుడు కాకపోతే ఆయన గురించి మాట్లాడే ధైర్యం నువ్వు చేయగలవా. అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం గురించి నీ ప్రక్కనే ప్రెస్ మీట్ లో కూర్చున్న వ్యక్తులను అడగాలి నువ్వు నోరు ఉంది, అధికారం ఉంది అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది ఉండదు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిది అని గతంలో నువ్వు చేసిన కార్యక్రమాల పై మేము నోరు విప్పితే బీజేపీ పార్టీ కూడా నిన్ను ఛీదరించుకుంటుంది అని అన్నారు.పులివెందుల ప్రజలకు ఉపయోగపడే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తుంటే నోరు మెదపలేని దద్దమ్మ లు మీరు కాదా అని వారు ప్రశ్నించారు.పులివెందులలో అవినీతి జరిగింది అని చెప్తున్నావు, కేంద్ర రాష్ట్రలలో అధికారం లో ఉన్న మీరు ఎందుకు నిరూపించలేక పోతున్నావు అని వాళ్ళు అడిగారు.కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి బిసి నాయకులు కోడి రమణ, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కనక( గంగాధర్ ), చెన్నూరు కార్తీక్ నవీన్ పాల్గొన్నారు.

# అవినాష్ రెడ్డి ఎంత సౌమ్యుడో ప్రజలందరికీ తెలుసు

- బిజెపి నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి
- వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గయూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
వైయస్ అవినాష్ రెడ్డి ఎంత సౌమ్యుడో జిల్లా ప్రజ లందరికీ తెలుసు అని బిజెపి నాయకులు శశిభూ షణ్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘ వేంద్ర రెడ్డి లు అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి నాయకులు గొప్పల కోసం లేనిపోని మాటలు మాట్లాడుతున్నారని వారన్నా




రు. ప్రజాస్వామ్యం గురించి ఎవరైనా మాట్లాడొచ్చని అది మీకు తెలియకుంటే ఎవరినైనా అడిగి కనుక్కోవాలి అన్నారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడడం కాదు సరికాదు కళ్ళు తెరిచి చూస్తే అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రజాస్వామ్యం లో ఎవరిని ఎవరైనా విమర్శించే హక్కు ఉందన్నా రు. బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంద న్నారు. ఎవరు దోచుకుం టున్నారో ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారన్నా రు. అవినాష్ రెడ్డి క్రూరుడు అయి ఉంటే జడ్పిటిసి ఎన్నికలు మీరు గెలిచే వారే కాదన్నారు. అభివృద్ధి జరిగిందో లేదో మీకు కనిపించలేదా, ఎవరి గురించి ఎవరు ఏమి మాట్లాడుకుంటున్నారో బయటకొచ్చి తిరిగితే అర్థమవుతుంద న్నారు. అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుబ్బయ్య, భాగ్య రాజ్ , రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77 వ యన్.సి.సి. దినోత్సవ వేడుకలు - సి.టి. ఓ సమూయేలు

ప్రజాభూమి,పులివెందుల
పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు 77 వ నేషనల్ క్యాడేట్ కార్ప్స్ దినోత్సవం వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి,వైస్ ప్రిన్సిపా ల్ ఫాదర్ వన చిన్నప్ప ఆదేశాల మేరకు కళాశాల యన్.సి.సి



సి.టి. ఓ సమూయేలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి మాట్లాడుతూ " దేశానికి సేవ చేయాలనే ఆలోచన విద్యార్థులకు ఈ యన్.సి.సి ద్వారా ఏర్పడుతుందని,ప్రథమ చికిత్స, విపత్తులు, అత్యవసర సమయాల్లో యన్.సి.సి పాత్ర చాలా కీలకమైనదన్నారు. ప్రాణాలకు సైతం సైనికులతో కలిసి ఎన్నో రకాల కార్యక్రమాలలో క్యాడెట్లు తమ సేవలను అందించడం జరుగుతుందన్నారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల లో పాల్గొంటూ సేవ చేస్తున్నారని,వీరి కోసం ప్రభుత్వం ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేసినదన్నారు. ప్రతి ఒక్క క్యాడెట్ కూడా మన అమరులను, దేశం కోసం పోరాడిన వారిని ఆదర్శంగా తీసుకొని రిజర్వేషన్ ఉపయోగించి చిన్న వయస్సు లోనే గొప్ప స్థాయికి ఎదగాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**-విధులు నిర్వర్తించకుండా యవ్వారాలు చేస్తారా !!**
**-అంగన్వాడి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశం**
**-ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆగ్రహం**

ప్రజాభూమి,పులివెందుల
అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు విధులు నిర్వర్తించకుండా యవ్వారాలు చేస్తారా అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్లపై మండిపడ్డారు. శనివారం పట్టణం లోని రాజారెడ్డి వీధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో 20 మంది పిల్లలు ఉండాల్సిన చోట కేవలం 3 మంది పిల్లలే ఉం



డడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే హాజరు పట్టికను సరిగా నిర్వహించకపో వడం, అంగన్వాడి టీచర్లు,సూపర్వైజర్ లు విధుల్లో నిర్లక్ష్యం చూపుతూ వేరే అంగన్వాడి కేంద్రాలలో ఉ ండకుండా అందరూ ఒకచోట చేరి ముచ్చట్లు పెట్టుకుంటూ ఉండడం పై ఎమ్మెల్సీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పిల్లల పోషణ, విద్య, ఆరోగ్యంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు విరుద్ధంగా ఈ తరహా నిర్లక్ష్యం అంగీకారయోగ్యం కాదని హెచ్చరించారు.విధుల్లో అలక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ ఆదేశాలు జారీ చేశారు.

# కేబుల్ దొంగలు చికార్కు

**వ్యసనాలకు బానిస అయ్యే దొంగతనాలు**
**రూ 2,85,000 ల కాపర్ వైరు స్వాధీనం**


ప్రజాభూమి, పులివెందుల టౌన్
రైతుల పొలాల్లో కేబుల్ వైర్ ను కత్తిరించి, షెడ్డు పగలకొట్టి అందులోని కేబుల్ వైర్ ను ,ట్రాన్స్ఫార్మర్ లను పగులగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగిలించిన కేసుల్లో ఇద్దరు ముద్దాయిలను



అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి మురళి నాయక్ తెలిపారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రాని కి చెందిన జాఫర్ షరీఫ్, హరూన్ రషీద్, సత్యసా యి జిల్లా కొత్తచెరువు కు చెందిన సురేంద్ర లు డ్రైవర్లుగా ఉంటూ వ్యసనాలకు బానిసలై డబ్బు సంపాదించేందుకు కేబుల్ వైర్ చోరీలకు పాల్పడే వారన్నారు. తోటల వద్ద కాపర్ వైర్లు,అలాగే ట్రాన్స్ఫారం ను ధ్వంసం చేసి వాటిలో ఉన్న కాపర్ వైర్లను దొంగలించే వారన్నారు. వీరిపై తొండూరు, సింహాద్రిపురం,లింగాల పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు కావడం జరిగిందని అయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన ఎస్సై అనిల్ కుమార్ లింగాల మండలం అంబకపల్లె గ్రామ సమీపంలోని వైయస్సార్ విగ్ర హం వద్ద గల మురారిచింతల క్రాస్ రోడ్, పులివెం దుల ముదిగుబ్బ మెయిన్ రోడ్డు వద్ద జాఫర్ షరీఫ్, హరూన్ రషీద్ అదుపులోకి తీసుకొని విచారించగా కేబుల్ వైర్లు చోరీ చేసినట్లు వారు ఒప్పుకోవడంతో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపా రు. సురేంద్ర తప్పించుకొని పారిపోయినట్లు డి. ఎస్. పి తెలియజేశారు. కేబుల్ వైర్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సీఐ వెంకటరమణ ఎస్సై అనిల్ కుమార్ ను డి. ఎస్. పి అభినందించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సీఐ వెంకట రమణ, లింగాల ఎస్ఐ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు ఘనంగా శ్రీ సత్య సాయిబాబా శత వర్ష జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత వర్ష జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వేంపల్లె సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ తెలిపారు. ఇందులో భాగంగా 23వ తేది ఆదివారం శ్రీ షిర్డీ సాయి బాబా మందిరంలో శ్రీ సత్య సాయిబాబా స్వామి వారి శత వర్ష జన్మదినం సందర్భంగా ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, అభిషేకం అనం తరం కోలాటం, మంగళ వాయిద్యాల నడుమ



వైభవంగా స్వామివారి గ్రామోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

ప్రజా భూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల సిఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమ సుందర్ రావును బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. సర్కిల్



పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని రవీంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, మౌలాలి, విజయ్ కుమార్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్ హాస్టల్ ను అభివృద్ధి చేస్తాం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కాశి నాయన మండలం నరసాపురంలోని ఏపీ మోడల్ స్కూల్ లోని బాలికల వసతి గృహాన్ని శనివారం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, ఎఈ భాషతో కలిసి పరిశీలించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ..హాస్టల్ ప్రాంగణాన్ని మొత్తం తిరిగి వసతి గృహంలో ఉన్న పలు సమస్యలను గుర్తించామన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి వసతి గృహ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, టిడిపి నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాధవరంలో ఖాళీగా ఉన్న సచివాలయం -స్మార్ట్ రేషన్కార్డు కోసం మహిళకి పనితిప్పలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:
సిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామ సచివాలయం-2లో శనివారం సిబ్బంది హాజరు కాకపోవడంతో కుర్చీలు ఖాళీగా కనిపించాయి. సచివాలయంలో ఎనిమిది మంది సిబ్బంది ఉండగా, మహిళా పోలీసు ప్రసన్న మాత్రమే విధులకు హాజరయ్యారు. పంచాయతీ సెక్రటరీ డిప్యుటేషన్ కారణంగా ఇతర గ్రామానికి వెళ్లినట్లు ఆమె





తెలిపింది. మిగతా సిబ్బంది గైర్హాజరు విషయంపై ఆమెకు సమాచారం లేదని చెప్పింది.పార్వతీపురం గ్రామానికి చెందిన జగడ మాధవి నాలుగు రోజులుగా స్మార్ట్ రేషన్ కార్డు కోసం సచివాలయం చుట్టూ తిరుగుతున్నా, సిబ్బంది అందుబాటులో లేక ఇబ్బందిపడ్డట్లు తెలిపింది. రేషన్ డీలర్ వద్ద అడిగినా సచివాలయానికే పంపారని, అయితే అక్కడ కూడా ఎవ్వరూ లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు స్పందిస్తూ, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాధవికి స్మార్ట్ రేషన్ కార్డు మంజూరు చేసే ప్రక్రియ వెంటనే చేపడతామని హామీ ఇచ్చారు.

# ప్రజాదర్బార్లో చమర్తి జగన్ మోహన్ రాజు - ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని అధికారులకు సూచనలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:
రాజంపేట పట్టణం: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చిన్న చిన్న అవసరాల కోసం ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ




తిరగనీయొద్దని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చమర్తి జగన్ మోహన్ రాజు, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, అందుకు అనుగుణంగా అధికారులు ప్రజా సేవలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా వ్యవహరించాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీ.వి. సుబ్బరాజు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన సీఐ హేమ సుందర్ రావు

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలను శనివారం పోరుమామిళ్ల సిఐ హేమ సుందర్ రావు సందర్శించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ భద్రత, బాల్య వివాహాల నివారణ ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలపై వివరించామన్నారు. అదేవిధంగా వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. లైంగిక వేధింపుల వంటి సమస్యలు వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు.



# దాతలు భాను ప్రకాష్ అందించిన 20 సైకిళ్లను విద్యార్థినులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి





చంద్రగిరి మండలం పరిధిలోని దొర్నగంబాల పంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు సైకిల్లు వితరణకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థి భానుప్రకాష్ కి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలియజేశారు. దొర్నగంబాల ఉన్నత పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లడంతో పాటు సొంత ఊరు లో.. చదివిన పాఠశాలకు మెరుగైన వసతులతో అభివృద్ధి చేయాలని సంకల్పం పెట్టుకున్న భాను ప్రకాష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దాత భాను ప్రకాష్ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని పాలనలో ఎనలేని అభివృద్ధి చెందుతుందని అందుకు తమ వంతు సహాయం అందించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కంప్యూటర్లు, సీసీ కెమేరాలు, బీరువాలు, వాటర్ ఫిల్టర్, 2 క్లాస్ రూములు కట్టించడంతో పాటు విద్యార్థులకు 20 సైకిల్ ఇవ్వడం జరిగిందన్నారు. భానుప్రకాష్ గొప్ప మనసుతో మండలంలోని అన్ని పాఠశాలకు 10 కంప్యూటర్లు వితరణ చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని కి తెలిపిన భాను ప్రకాష్ . సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన భానుప్రకాష్ కి పాఠశాల ఉపాధ్యాయుల బృందం





గ్రామస్తులు కూడా సన్మానించిన అనంతరం కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే దాతను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య వ్యవస్థలో మెరుగైన మార్పులు చేపట్టాలని దూర చూపుతో మంత్రి నారా లోకేష్ అనేక మార్పులు తీసుకొచ్చారు. దూర ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి నారా లోకేష్ స్వయంగా చూసారు. విద్యార్థులు పడుతున్న కష్టాలు చూసి తక్షణమే ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించి దూర ప్రాంతాల విద్యార్థులకు ఆటోకు 600 రూపాయలు ఇప్పించాలని మంత్రి తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుక ఉద్యోగాలు భర్తీ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులు మంచి చదువుతో పాటుగా మంచి నడవడికతో ముందుకు వెళ్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. అనంతరం దాత అందించిన సైకిలను విద్యార్థులకు ఎమ్మెల్యే, దాత భాను ప్రకాష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాప్టిస్ట్ షారోన్ ప్రార్థనా మందిరం ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని జమీన్ కొత్తపాలెం గ్రామంలో శనివారం బాప్టిస్ట్ షారోన్ ప్రార్థన మందిరమును కంచర్ల ప్రభుదాసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె.వి.సి ప్రెసిడెంట్ వేము దినకర్ ముఖ్య అతిథిగా పాల్గొని దైవ సందేశం అందించారు. చర్చి నిర్వాహకులు పాస్టర్ పి.సుధాకర్ మాజీ సర్పంచ్ వైస్ ఎంపీపీ, తిరుపతి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డిని పాస్టర్ తో పాటు, కేవిసి ప్రెసిడెంట్ వేము దినకర్, ఏడుకొండలు తదితరులు ఘనంగా సన్మానించారు. చర్చి నిర్మాణంలో బిజెపి నాయకుడు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. పురుషోత్తమ రెడ్డి కుల, మతాలకు అతీతంగా మానస వాదిగా వ్యవహరిస్తున్నారంటూ ఈ కార్యక్రమాన్ని హాజరైన పలువురు ప్రముఖులు ప్రశంసించారు...

## వైభవంగా శ్రీవారి పాదుకల ఊరేగింపు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం సాయంత్రం గరుడ సేవను పురస్కరించుకుని ఉదయం శ్రీవారి స్వర్ణపాదుకల ఊరేగింపు వైభవంగా జరిగింది.



తిరుమల శ్రీవారి ఆలయం నుండి స్వామి వారి స్వర్ణపాదుకలను మొదట తిరుచానూరులోని పసుపు మండపం వద్దకు తీసుకు వచ్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. అమ్మవారి గరుడసేవ రోజున శ్రీవారి స్వర్ణ పాదుకలు తీసుకురావడం ఆనవాయితీగా వస్తోంది. గరుడ సేవ రోజున తిరుమలలో స్వామి వారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన గరుత్మంతుని పై విహరిస్తారు. గరుడసేవ తిరుచానూరులో అమ్మవారికి జరుగుతున్నపుడు శ్రీవారు తనకు గుర్తుగా పాదుకలను పంపుతున్నాడని పురాణాలు చెబుతున్నాయి. కార్యక్రమంలో టీటీడీ సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుభాష్, ఇతర ఉన్నతాధికారులు,అర్చకులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల క్లస్టర్ వనరుల కేంద్ర సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం ప్రాథమిక స్థాయి క్లస్టర్ వనరుల కేంద్ర సమావేశం ఎంఈఓ రవీంద్రనాథ్ ఎంఈఓ – 2 ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించబడింది.



మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై పలు విద్యా అంశాలపై చర్చించారు. విద్యార్థుల నేర్పు ప్రమాణాలు, హాజరు పరిస్థితులు, శానిటేషన్ స్థితి వంటి అంశాలను సమీక్షించి పాఠశాలల పనితీరుపై అధికారులు సూచనలు అందించారు. నూతన పాఠ్య పుస్తకాల బోధన విధానాల పై రీసోర్స్ పర్సన్ ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం ఇచ్చారు. క్రియాశీలక బోధన పద్ధతులు, తరగతిలో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు అమలు చేయాల్సిన అవసరాన్ని అధికారులు హైలైట్ చేశారు. స్కూల్ గ్రాంట్స్ వినియోగం, రికార్డుల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## మాదకద్రవ్యాలను నిర్మూలించాలి - ఏపిఎం టి. ధనంజయ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

దేశానికి పట్టుకొమ్మలైన యువత మాదకద్రవ్యాల వైపు వెళ్లకూడదని ఏపిఎం టీ ధనుంజయ రెడ్డి అన్నారు. మారక ద్రవ్యల ముక్త భారత్ కింద శనివారం జి ఎన్ కండ్రిగ జడ్పీ హైస్కూల్, బీముని చెరువులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీనేజ్ వయసులోని యువతి, యువకులు మార్పు లు తల్లిదండ్రులు గమనించాలని అన్నారు. చెడు అలవాట్లు వైపు వెళ్లకుండా చూడాలని సూచించారు. వ్యసనాల బారి పడకుండా ఉన్నంతంగా అభివృద్ధి చెందితే తద్వారా వారి కుటుంబ జీవన ప్రమాణాలు పెరుగుతుందని తెలియజేసారు. వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీసీలు, రాజేశ్వరి, నిమ్మి వివో అధ్యక్షులు , వివోఏ రాధిక, సీఆర్పీలు,వివోలీడర్లు లీడర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు టిడిపి నేత కట్టా వెంకటరమణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట

నెల్లూరు జిల్లా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సతీమణి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి టిడిపి నేత కట్టా.వెంకటరమణారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి నివాసంలో జరిగిన ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేత కట్టా.వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కట్టా.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ..కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆమె మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు...

# తిరుపతి జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం

**ఎంపీ గురుమూర్తి పలు సూచనలు -కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు కోటి రూపాయల ఎంపీ నిధులు కేటాయిస్తామని ప్రకటన**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్



తిరుపతి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నేడు తిరుపతి జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో దిశ కమిటీ ఛైర్మన్ హోదాలో తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలు చర్చకు వచ్చాయి. ఇందులో ప్రదానంగా వర్షాకాలం చెరువు కట్టలు బలోపేతం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఎంపీ కోరారు. కలత్తూరులో జరిగిన సంఘటనలు మరెక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలన్నారు. కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు 1 కోటి రూపాయల ఎంపీ నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలలో జరిగిన నష్టానికి సరైన పరిహారం అందించాలని ఎంపీ సూచించారు. ఈ వరదలో గ్రామంలోని అందరి ఇళ్లలోని గ్యాసు సిలిండర్లు కూడా కొట్టుకు పోయాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు సిఎస్ఆర్ కింద వారికి మరలా సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. దళితులు, వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నివసించే గ్రామాలను అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కోసం వెచ్చించవలసిన 10 కోట్ల నిధులను ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. సముద్ర తీర ప్రాంతాలలో జల జీవన మిషన్ ద్వారా చేపడుతున్న పనులను వేగవంతం చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఎంపీ సూచించారు. ఎంపీ నిధులతో చేపట్టే పనులకు ఫీజబిలిటీ రిపోర్ట్, బిల్లుల చెల్లింపు ప్రక్రియలో జాప్యం జరుగుతుందని లోపాలు సరి చేసుకొని ఒక నిర్దిష్టమైన ప్రణాళికా రూపొందించాలని ఆదేశించారు. సాగరమాల రహదారులు నిర్మిస్తున్న ప్రాంతాలలో సర్వీసు రోడ్లు నిర్మించకపోవడం వలన ఆ ప్రాంతాలు అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా రైతులు పంట పొలాలలోకి వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపవలసిందిగా కలెక్టరుని కోరగా ఆయన తన సమ్మతిని తెలియజేశారు. తిరుపతి జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి సిఎస్ఆర్ కింద సుమారు 180 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా..ఎక్కడో ఖర్చు చూపుతున్నారని కనీసం 40 శాతం నిధులు జిల్లాలో ఖర్చు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుని కోరారు. ఆ నిధులను అత్యవసర సమయాలలో వినియోగించుకోవచ్చని ఎంపీ తెలిపారు. మునిసిపాలిటీలలో డ్రైనేజి కాలువల నిర్మాణం వేగవంతం చేస్తూ..వర్షాకాలం కాబట్టి అంటు వ్యాధులు ప్రబల కుండ పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ వారిని ఎంపీ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గ్రహాలలో ఆర్ఓ ప్లాంటులు పని చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులని కోరారు. మధ్యాహ్న భోజనంతో పాటు, వసతి గృహాలలో పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు. గత సంవత్సర కాలంలో నాయుడుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి, ప్రాంతాలలోని వసతి గృహాలలోని విద్యార్థులు కలుషితాహారం కలుషితమైన నీరు వలన అనారోగ్యం బారిన పడ్డారని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ పిల్లల్లో జన్యులోపాలతో ఉండే వారిని ఎంత మందిని గుర్తించారని ఎంపీ ప్రశ్నించగా అందుకు అధికారులు సమాధానం ఇస్తూ ప్రస్తుతానికి చంద్రగిరి నియోజకవర్గంలోని మూడు పంచాయితీలలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు జిల్లా మొత్తం అమలు చేయాలని ఎంపీ కోరగా విడతాల వారీగా జిల్లా మొత్తం విస్తరిస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు...

## కోట పట్టణంలో రేపు బహుజన రాష్ట్ర ఐక్య వేదిక



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలో రేపు బహుజన రాష్ట్ర ఐక్య వేదిక నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బహుజన రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షుడు మీజూరు మాధవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 23వ తారీఖున భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని బిట్ 1 సచివాలయం ప్రాంగణంలో కోటహొబహుజన ఐక్యవేదిక మాల ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభను గూడూరు నియోజకవర్గం లోని ప్రతి ప్రాంతం నుండి ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో 5 ప్రాంతాలలో సభలు నిర్వహిస్తున్న నేపద్యంలో మొదటి సభకు కోట మండలంలో జరగడం ఆనందంగా ఉందని తెలిపారు. మన బిడ్డల భవిష్యత్తు కోరకు పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ సభకు తెలంగాణా రాష్ట్ర కార్మిక గనుల శాఖా మంత్రి గడ్డం.వివేక్ వెంకటస్వామి, రాజ్యాంగ రక్షకదల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెంజర్ల రాజేష్ వంటి ప్రముఖులు విచ్చేస్తున్న సంధర్భంగా గూడూరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు...

## లేబర్ కోడ్లను తక్షణమే నిలుపుదల చేయాలి - సిపిఎం డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

కార్మిక వర్గాల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలుపుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇన్నాళ్ళూ కార్మిక సంఘాల ఒత్తిడితో లేబర్ కోడ్ల అమలులో జాప్యం చేసిన మోడీ సర్కార్ బీహార్ ఎన్నికల్లో విజయం సాధించిన తక్షణమేఆచరణలో తీసుకొచ్చిందని పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ను అమల్లోకితెస్తే కార్మికులు సమ్మె హక్కుతో పాటు అనేక ప్రయోజ నాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకుచౌకగా శ్రమ శక్తిని అందించడం. ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిందని మండిపడ్డారు. సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే నిరసన ఉల్లంఘన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం.మణి, ఈశ్వరయ్య, అన్వర్ బాషా, తదితరులు పాల్గొన్నారు...

## వెండితెరపై మోహన్ బాబు 50 సంవత్సరాలు..!

### యంబియులో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు..

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

ఎం బి యు చాన్సులర్ డాక్టర్ మోహన్ బాబు వెండితెరపై 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎం బి యులో స్వర్ణోత్సవ వేడుకల సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వెండితెరపై తనదైన శైలిలో నటించి పద్మశ్రీ అవార్డు అందుకున్న మోహన్ బాబు విద్యపై ఆసక్తితో ఏ రంగంపేటలో ఎంబియూ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు విధ్యను అందిస్తున్నట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నాగరాజు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సారథి, డీఎఫ్ బి. రవి శేఖర్, జి ఎమ్, దీన్లు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



## శ్రీజడైరి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ కిట్లుపంపిణి



ప్రజా భూమి:యర్రావారిపాలెం.

యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ తడికిలచేనుపల్లి లో శ్రీజడైరి ఆధ్వర్యంలో పాలఉత్పత్తి దారులసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి శ్రీజడైరీ తరుపున పి ఐ పి అధికారి కేశవ, సూపర్వైజర్ నాగరాజు,వెటర్నరీ అసిస్టెంట్ యాదగిరి హాజరయ్యారు.పి ఐ బి కేశవ మాట్లాడుతూ మెడికల్ కిట్లు డైరీ తరుపున ఉచితంగా పంపిణిచేస్తున్నట్లు తెలిపారు.వాటిని ఎలా వినియోగించాలో కేశవ తెలిపారు. సూపర్వైజర్ నాగరాజు మాట్లాడుతూ శ్రీజడైరీ నాణ్యమైనపాలకు ఇతరడైరీ ల కంటే అధికధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. పాలఉత్పత్తి దారులకు వైద్యసలహాలు ఇచ్చారు.ప్రతి ఏటా బోనస్, ఇతర గిఫ్ట్ లు అబదిస్తున్నట్లు తెలిపారు.పాలఉత్పత్తిదారుల అవగాహన కార్యక్రమానికి హాజరైన రైతులఆనందరికి స్వీట్ బాక్స్ లు అందుంచారు. ఈ కార్యక్రమానికి పాలమిత్ర చిన్నపరెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
ఆదివారం 23 నవంబర్ 2025

# ఏప్రిల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- ఓటర్ల జాబితా సేకరించిన ఎన్నికల సంఘం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సన్నద్ధం
- ఫిబ్రవరి నెలాఖరుకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తే.. మార్చిలో నోటిఫికేషన్
- ఏప్రిల్‌లో మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు ఆర్సి ఇంచార్జి జనార్దన్




స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. 175 నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు సేకరించిన ఎన్నికల సంఘం మున్సిపల్, పంచాయతీల వారీగా జాబితా సిద్ధం చేయనుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ పై పురపాలక, పంచాయతీరాజ్ శాఖలకు వేర్వేరుగా లేఖలు రాసింది. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌తో సమావేశమై ఏర్పాట్ల పై చర్చించినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అందుకు ఏర్పాట్లు చేస్తోంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి తీసుకుంది. వీటి నుంచి మున్సిపల్, పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం మున్సిపల్, పంచాయతీల్లో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయడమే తడవుగా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది. ఎన్నికల కమిషనర్?ను కలిసిన మంత్రి నారాయణ, ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నిని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ శుక్రవారం కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక సంస్థలకు ఎన్నికల ఏర్పాట్ల పై ఎన్నికల సంఘం పురపాలక, పంచాయతీరాజ్ శాఖలకు వేర్వేరుగా ఇటీవల లేఖలు రాసింది. ప్రభుత్వ సన్నద్ధత పై మంత్రి నారాయణ ఎన్నికల కమిషనర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని సీఎం చంద్రబాబు ఈ నెల 19న టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సూచించారు. మూడు లేదా నాలుగు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని ఇప్పటి నుంచే ప్రజల్లో ఉండాలని ఆయన చెప్పడం ద్వారా ప్రభుత్వం స్థానిక సమరానికి సిద్ధమవుతోందన్న విషయం స్పష్టమవుతోంది. మరో నాలుగు నెలల్లో పదవీ కాలం పూర్తి 2021 ఫిబ్రవరిలో పంచాయతీలకు అదే ఏడాది మార్చిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం మరో నాలుగు నెలల్లో ముగియనుంది. మూడు నెలలు ముందుగా డిసెంబరులో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం యోచిస్తోంది. ప్రభుత్వ సన్నద్ధత లేకుండా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లేఖల పై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఇంకా సమాధానం రాలేదు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనల ప్రకారమైతే డిసెంబరులో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. ఏప్రిల్‌లో మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికి 30 నుంచి 45 రోజుల సమయం అవసరమని అధికారులు చెబుతున్నారు. పంచాయతీ మున్సిపల్ ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం ముగిశాకే ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఫిబ్రవరి నెలాఖరుకు రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేస్తే మార్చిలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఏప్రిల్‌లో మొదటి వారంలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో 1.20 లక్షల బ్యాలట్ బాక్సులు స్థానిక ఎన్నికలకు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక నుంచి అదనంగా దాదాపు లక్ష బ్యాలట్ బాక్సులు తెప్పించాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది. గత ఎన్నికల సమయంలోనూ ఇతర రాష్ట్రాల నుంచి వీటిని తెప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.20 లక్షల బ్యాలట్ బాక్సులు ఉన్నాయి. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే అదనపు బాక్సులు అవసరమవుతాయని భావిస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్ల కోసం పంచాయతీరాజ్, పురపాలకశాఖల నుంచి సీనియర్ అధికారులు, సిబ్బందిని డిప్యుటేషన్‌పై పంపాలని ఆ శాఖలను ఎన్నికల సంఘం కోరింది. ఎన్నికల సమయంలో ప్రతిసారి ఈ శాఖల నుంచి 20 – 25 మంది అధికారులు, సిబ్బంది సేవలను వినియోగించుకుంటోంది. రాష్ట్ర స్థాయిలో ఏర్పాట్లతో పాటు జిల్లాలతో సమన్వయం కోసం వీరిని వినియోగిస్తారు...

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం మనందరి బాధ్యత

## -అంజూరు తారక్ శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణంలోని 1 నుండి 8 వార్డులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులత వైఎస్ఆర్ సీనియర్ నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. వార్డు వైజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను వారితో చర్చించి ప్రతి వార్డులో 15 కమిటీలు ప్రతి కమిటీలో 9 మంది సభ్యులతో ఏర్పాటు చేసే విధంగా నాయకులకు సూచనలు ఇవ్వడం జరిగింది. 35 వార్డులలో కూడా కమిటీ ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా అందరూ పని చయాలని చెప్పి సూచించడం జరిగినది ఈ రాష్ట్రంలో అది బలమైన పార్టీ పేదలకు అండగా నిలిచే పార్టీ బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు భరోసా ఇచ్చే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి పథకాన్నించి ప్రతి కుటుంబ సభ్యుడిగా నిలిచిన జగన్మోహన్ రెడ్డికి మనందరం బాసరగా నిలుస్తూ పార్టీని వార్డు స్థాయి నుంచి అటు మహిళా విభాగాలు గాని విద్యార్థి విభాగాలు యువత విభాగాలు మైనార్టీ విభాగాలు బూత్ కమిటీలు వాలంటరీ కమిటీలు సోషల్ మీడియా కమిటీలు వీటన్నిటినీ కూడా ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని కార్యకర్తలను నాయకులను కలిసి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజూరు. శ్రీనివాసులతో పాటు పార్టీ సీనియర్ నాయకులు చంద్రరాజు, పసల. రమణయ్య, పసల.సుమతి, శ్రీహరి సురేష్, పఠాన్ ఫరీద్, ముని కృష్ణారెడ్డి, పసల.కిష్టయ్య, పసల.సురేష్, కాయ్యూరి.ఈశ్వరయ్య, కామి వెంకటేశ్వర్లు, వసంత్, కాయ్యూరి కోదండమ్, యుగంధర్ రెడ్డి, సుధాకర్, రమేష్, డాక్టర్.శివశంకర్, సి.ఆర్.డి, ప్రభాకర్, నాగమ్మ, రాజా, పత్తి.మణి, కొటే.శరవణ, ఆవుల.శ్రీనివాసులు, వల్లం.గోపి, గాండ్ల.ప్రకాష్, భాస్కర్ ముదిరాజ్, కమలాకర్, షేక్.అస్లాం, జయశంకర్, సుభాష్, రామచంద్రయ్య, బాల, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు...

# కోట దళితవాడలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఈసీ సభ్యుడు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, వైసీపీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ల పిలుపు మేరకు కోట మండల పార్టీ అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి సూచనలతో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం. కోట పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు షేక్.మొయిన్ బాషా ఆధ్వర్యంలో కోట దళితవాడలో శనివారం సాయంత్రం జరిగింది. కోటి సంతకాల సేకరణ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా షేక్ మొయిన్ బాషా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించాలన్నా ఉద్దేశ్యంతో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి అందులో 7 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తిచేసి 5 కళాశాలలో తరగతులు ప్రారంభించడం జరిగిందన్నారు. పేదలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తే అసంపూర్తిగా ఉన్న కళాశాలల నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండా కుట్ర పూరితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిపిపి పేరిట ప్రైవేటీకరణ చేయడం తగదన్నారు. ప్రజాభీష్టం మేరకు చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చంటి, పఠాన్ షఫి, పనబాక.శిరీష, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# కిడ్నీ బాధిత కుటుంబానికి జీవనోపాధి

## రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల దాతృత్వం




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని తెలుగుగంగ కాలనీలో నివసిస్తున్న రేవతి కుటుంబం గత కొంతకాలంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. రేవతి భర్త మధు రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయకుండా మంచాన పడిపోవడంతో కుటుంబం జీవనోపాధి కోల్పోయి పిల్లలను కూడా పోషించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తిరుపతి జిల్లా పంచాయితీ అధికారి సుశీలాదేవి ద్వారా తెలుసుకున్న రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల వెంటనే స్పందించి ఆ కుటుంబానికి తోడుగా నిలిచారు. జీవనోపాధిగా నిలిచే విధంగా ఇడ్లీ అంగడి ప్రారంభించేందుకు కావలసిన స్టవ్, ఇడ్లీ వంట సామాగ్రి, దోశల పెనం,నెల రోజులకు అంగడికి సరిపడిన పప్పులు, బియ్యం, మసాలా దినుసులు తదితర సామాగ్రి తన ప్రతినిధుల ద్వారా అందజేశారు. సహాయం అందుకున్న రేవతి. కుటుంబం సుశీలా దేవికి దాత రమేష్ నాథ్ లింగుట్ల కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ మొగ్రిమేకల.దేవరాజులు, సమగ్ర శిక్ష జిల్లా అధికారి డాక్టర్ సుధాకర్ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# బాధితలకు సీఎం సహాయ నిధి అందజేత

ప్రజాభూమి ప్రతినిధి – నగరి

నింద్ర బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని చెక్కు రూపంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించి ఆదుకుంటూ వున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కు బాదితుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నింద్ర మండలానికి చెందిన పలువురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకోగా వారి చికిత్స కోసం అయిన బిల్లును తన రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ ఎఫ్ కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. వారికి నేడు సహాయ నిది చెక్కులు అందిస్తున్నామన్నారు. శ్రీరామాపురం కు చెందిన కె. బాలకృష్ణకు 90,919 రూపాయలు,ఎంఎస్‌విఎం పురంకు చెందిన ఓబుల్ రాజుకు రు. 1.62 లక్షలు, నెట్టేరికి చెందిన సిరాన్ కు రూ. 90,458, నింద్ర తోటి స్ట్రీట్ కు చెందిన రాజేశ్వరికి రూ. 19వేలు, ఇరుగువాయికి చెందిన భూషణంకు రూ. 35,227, నింద్ర కోటా స్ట్రీట్ కు చెందిన భవానికి రూ. 25,656, అగరంకు చెందిన నిరోషా కి 15 వేలు, ఎలకాటూరుకు చెందిన అలిమేలుకు రూ.41, 084, అగరంకు చెందిన బోస్ కు రూ.30,787 రూపాయలను చెక్కు రూపంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# రాపూరు తహశీల్దార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దళిత నేతలు

ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు



ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పుట్టిన రోజు జరుపుకుంటున్న రాపూరు మండల తహశీల్దార్ వి.లక్ష్మి నరసింహంని మర్యాద పూర్వకంగా వారి కార్యాలయంలో కలిసిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసీ.పెంచలయ్య, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చెంబెట్టి.ఉష శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది...

# కళ్యాణ వెంకన్నకు భక్తులు వెండి నక్షత్ర హారతి విరాళం..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

మండలంలోని శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి హైదరాబాద్కు చెందిన భక్తులు వెండి నక్షత్ర హారతిని విరాళంగా అందజేశారు. శనివారం హైదరాబాదు కు చెందిన మణికుమార్, మయూర్, రాకేష్, రాజేష్ అనే భక్తులు రూ.2.50 వేల రూపాయల విలువ చేసి వెండి నక్షత్ర హారతిని ఆలయ అధికారి గోపీనాథ్, రాజేష్ కుమారులకు అందజేశారు. అనంతరం దాతలకు స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# స్వర్ణరథంపై శ్రీ మహాలక్ష్మి కటాక్షం

ప్రజాభూమి ప్రతినిధి,తిరుచానూరు:



తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఎస్ ఇ- 3 జగదీశ్వర్ రెడ్డి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో మరింత రుచికరమైన అన్నప్రసాదాలు

## ప్రత్యేకంగా రవ్వ కేసరి

## అన్న ప్రసాదాల పై భక్తుల ప్రశంస

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వేలాది మంది భక్తులకు టీటీడీ మరింత రుచికరమైన అన్న ప్రసాదాలు అందిస్తోంది. టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాల నాణ్యత, రుచి పై భక్తులు ప్రశంసించారు. టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీఅనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం పర్యవేక్షణలో టీటీడీ అన్నప్రసాద విభాగం అమ్మవారి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేకంగా రవ్వ కేసరి వడ్డిస్తోంది. తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్ లోని అన్నప్రసాద భవనంలో ప్రతిరోజు ఉదయం దాదాపు 2000 మందికి పొంగలి, ఉప్మా, వడ, చెట్ని, సాంబారు అందిస్తున్నారు. మధ్యాహ్నం, రాత్రి దాదాపు 10 వేల మందికి సాంబారు, రసము, చక్కెర పొంగలి, గోంగూర పచ్చడి, నిమ్మ కాయ ఊరగాయ, పప్పు, నెయ్యి, కర్రీ ప్రత్యేకంగా రవ్వ కేసరి వడ్డిస్తున్నారు. పంచమి తీర్థానికి మరింత రుచికరమైన అన్నప్రసాదాలు. శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రముఖమైన పంచమి తీర్థానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు మరింత రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా భక్తులు వేచి ఉండే 5 హోల్డింగ్ పాయింట్లైన నవజీవన్ కంటి ఆసుపత్రి ప్రక్కన, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణం, పూడి రోడ్డు, తోళ్లప్ప గార్డెన్, గేట్ నెంబర్ 4 వద్ద ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది.ఇందులో భాగంగా 24వ తేదీ సాయంత్రం 5 హోల్డింగ్ పాయింట్లలో సుండలు, బిసిబేలె బాత్, పులిహోర, రాత్రి ఉప్మా, బాదంపాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందివ్వనున్నారు. 25వ తేదీఉదయం 6:30 గంటలకు బాదం పాలు, బిస్కెట్, పొంగలి, ఉప్మా, మధ్యాహ్నం బిసిబేలెబాత్, పెరుగన్నం, వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు శ్రీవారి సేవకుల సహకారంతో అందించేందుకు టీటీడీ విస్తృత చర్యలు చేపట్టింది...

# అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు అందించాలి

● అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కొరకు పనిచేయాలి ● అర్హులైన పేదలకు, లబ్ధిదారులు ప్రజా సంక్షేమ పథకాలు అందించాలి ● దిశా సమావేశానికి గైర్హాజరు అయితే చర్యలు తప్పవు ● దిశా చైర్మన్, తిరుపతి ఎం.పి. గురుమూర్తి ● జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి

అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు ప్రజలకు తప్పక అందించాలని, అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కొరకు పనిచేయాలని తిరుపతి ఎం.పి. మరియు దిశా చైర్మన్ ఎం. గురుమూర్తి అధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశంలో గతంలో చర్చించిన పలు అంశాలపై తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులతో తిరుపతి పార్లమెంట్ సభ్యులు, దిశా చైర్మన్ ఎం. గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తో కలసి సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై శాఖల వారిగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తూ పార్లమెంట్ సభ్యులు మరియు దిశా చైర్మన్, జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మరియు దిశా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి గ్రామ ఆదర్శ యోజన, ఎం.జి.ఎన్.ఆర్.ఈ జి.ఎస్., పి.ఎం కుసుం, పి.ఎం సూర్య ఘర్ తదితర పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ముంతా తుఫాన్ నేపథ్యంలో కె.వి.బి పురం మండలము లో రాయలచెరువు గండి పడడం వల్ల కలత్తూరు గ్రామములో తీవ్రంగా నష్టపోయిన గ్రామస్తులకు ఆర్థికముగా అన్ని విధములుగా సహాయ సహకారములు అందించాలని, రైతుల పొలాల్లో ఇసుక మేటలను తొలగించుకొనుటకు, ఆవులు, గేదెలు, మేకలు, కోళ్ళు కోల్పోయిన వారికి, పంట నష్టం కలిగిన వారికి తిరిగి వ్యవసాయము చేసుకోనుటకు రైతులకు కావలసిన విత్తనములు సరఫరా చేయుటకు సంబందిత అధికారులు తగు చర్యలు తీసుకోనవాలన్నారు. రైతులకు పంట నష్టం కలిగినందున ఇన్సురెన్స్ నగదును వారికి చెల్లించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కే వి బి పురం మండలం నందు జరిగిన విపత్తుకు తన ఎం.పి ల్యాడ్స్ నిధుల నుండి ఒక కోటి రూపాయల నిధులను విడుదల చేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు. రేణిగుంట, నాయుడుపేట హై వే నందు తరచూ ప్రమాదములు జరుగుతున్నాయని వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పలు చోట్ల సర్వీసు రోడ్లను ఏర్పాటు చేయలని, గ్రామాలలో కనెక్టవిటీ రోడ్లు లేని చోట వీటి ఏర్పాటుకు సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎం.పి. ల్యాడ్స్ నిధుల వినియోగంలో జాప్యము జరుగుతున్నందున తిరిగి ప్రభుత్వం నుండి నిధులు కేటాయింపులో ఆలస్యం జరుగుతున్నదని కావున అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అదనంగా నిధులను కోరుటకు అవకాశం ఉంటుందన్నారు . సాగు చేసుకోనుచున్న భూములలో పట్టాలు మంజూరులో అటవీ శాఖకు సంబందించిన భూముల విషయములో సమస్యలు ఎదురవుతున్నందున రెవెన్యు మరియు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశానికి స్థానికంగా ఉన్న ఎం పి పి లు, ఎం పి టి సి లు , సర్పంచులను కార్యక్రామాలకు ఆహ్వానించడం ద్వారా కార్యక్రమంలో చర్చలు జరుగుతున్న అంశాలు, నిర్ణయాలు వారికి కూడా తెలిసే అవకాశం ఉంటుందని ఇలాంటి సమావేశాలలో వాటి సంబందించిన ప్రస్తావనలు తెలుపుటకు వారికి అనుకూలం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం నుండి అమలు అవుతున్న పథకాలను సమన్వయంతో అమలు కొరకు జిల్లాల్లో సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకునేలా కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలు మేరకు నిర్వహించు కుంటున్నామని, గౌ. ప్రధాన మంత్రి ఈ అంశంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ఉంటారని అన్నారు. దిశా సమావేశానికి గైర్హాజరు అయితే చర్యలు తప్పవన్నారు. అర్హులైన పేదలకు, లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజా సంక్షేమ పథకాలను అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. తదుపరి సమావేశం ఫిబ్రవరి మాసంలో ఉంటుందని తెలిపారు. సమావేశానికి సంబంధించిన సమాచారం గౌరవ సభ్యులకు ఇవ్వబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అందే ప్రతి శాఖ ఈ సమావేశానికి తప్పక హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన ఎ.టి.ఆర్. రిపోర్ట్ లను సమావేశానికి అందించాలన్నారు. గత దిశ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై పంచయాతీ రాజ్, మునిసిపాలిటి, డ్వామా, గృహనిర్మాణ శాఖ, టిడ్కో, అగ్రికల్చర్ ,ఇరిగేషన్, పశు సంవర్థక శాఖ, ఐ సి డి ఎస్, ఆరోగ్య శాఖ, జలవనరుల శాఖ, విద్యా శాఖ, ట్రాన్స్కో, గనుల శాఖ, సివిల్ సప్లై , పరిశ్రమలు , సంక్షేమ శాఖలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి కార్యక్రమాలకు సంబందిత శాఖల అధికారులు నిధులను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలనీ సూచించారు. తదుపరి అన్ని శాఖల వారు సమన్వయముతో పనిచేసి పురోగతి సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల జిల్లా పరిషత్ సి ఈ ఓ రవి కుమార్ నాయుడు, నెల్లూరు జిల్లా సి ఈ ఓ మోహన్ కుమార్, జిల్లాలోని మునిసిపల్ చైర్మెన్ లు , మునిసిపల్ కమిషనర్ లు , సోషల్ వెల్ఫేర్ డి డి విక్రం కుమార్ రెడ్డి, డి పి ఓ సుశీలా దేవి ,డి ఆర్ డి ఎ పిడి శోభన్ బాబు, డ్వామ పి డి శ్రీనివాస రావు, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, డి ఈ ఓ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, ల్యాండ్ అండ్ సర్వే ఎ డి అరుణ్ కుమార్, ఐ సి డి ఎస్ పిడి వసంత బాయ్ , గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, కార్మిక శాఖ అధికారి చిన్న లాలప్ప , తిరుపతి స్మార్ట్ సిటి మేనేజర్ చంద్ర మౌళి , నేషనల్ హైవే పిడి, సంబందిత జిల్లా అధికారులు , తిరుపతి మునిసిపల్ డిప్యూటి మేయర్ ఆర్ సి ముని కృష్ణా , ఎం పిపి లు,సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అసెస్‌మెంట్ క్యాంప్



ప్రజాభూమి ప్రతినిధి - నగరి

భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం దివ్యాంగులకు పరికరాలను అందించడానికి నిర్వహించిన ప్రత్యేక అసెస్‌మెంట్ క్యాంప్‌లో 620 మంది దరఖాస్తు చేసుకున్నారు. శనివారం పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డీవో అనుపమ ఆధ్వర్యంలో నోడల్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ కిరణ్ ఈ క్యాంప్‌ను నిర్వహించారు. నగరి మున్సిపాలిటీ, నగరి మండలం, నిండ్ర, విజయపురం మండలాల నుంచి వృద్దులు, దివ్యాంగులు 620 మంది వివిధ పరికరాలకు ధరఖాస్తు చేసుకున్నారు. డిల్లీ నుంచి వచ్చిన వైద్య బృందం సభ్యులు వీరిని పరిశీలించి 512 మందిని పరికరాలు పొందడానికి అర్హులుగా తేల్చారు. వీరిలో 305 మంది వృద్దులకు రూ. 29.09 లక్షల వ్యయంతో 1456 పరికరాలను, 207 మంది దివ్యాంగులకు రూ.33.12 లక్షల వ్యయంతో 403 పరికరాలను అందిస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వాణి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాము నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లో ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆద్వర్యంలో 18-11-2025 నుండి 22-11-2025 వరకు " ఆటో మోటివ్ మోడల్స్ డిజైన్ మరియు టెస్టింగ్ పై ఐదు రోజులు ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాము విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ఇంజినీరింగ్



కళాశాలల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో హాజరై చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.విశ్వక్సేనారెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవ సందర్భంలో మాట్లాడిన ఆయన ఇంజనీరింగ్ విద్యలో నూతన ధోరణులు, పరిశ్రమ అవసరాలు, మరియు ఆధునిక వాహన సాంకేతిక పరిజ్ఞానాలను అధ్యాపకులకు పరిచయం చేయడానికి ఉద్దేశించిన డిజైన్ అండ్ టెస్టింగ్ ఆఫ్ ఆటో మోటివ్ మోడల్స్ అనే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను అధ్యాపకులు దృఢమైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మొదటి రోజు ఇ.ఇ.ఇ. విభాగధిపతి డా.కె.పి.ప్రసాద్ రావు వాహనాల స్ట్రక్చరల్ మరియు డైనమిక్ అనాలిసిస్ అంశము పైన మాట్లాడారు. తదుపరి రోజులు డా.డి.రాజేష్ రెడ్డి, కో - కన్వీనర్ డా.జగదీష్, స్వర్ణ, శరవణన్ అధ్యాపకులు మోడల్ సిమ్యులేషన్, క్రాష్ టెస్టింగ్ ఫండమెంటల్స్, ఎలక్ట్రిక్ వాహనాల డిజైన్ ప్రాసెస్, వాహన పని తీరు మూల్యాంకనం వంటి అనేక ముఖ్య అంశాల పై ఉపన్యాసాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.డి.పి వివిధ ఇంజనీరింగ్ కాలేజెస్ నుంచి 50 మంది అధ్యాపకులు మరియు పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు. చివరి రోజు రిసోర్స్ పర్సన్ గా ఎం.రమేష్ ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ ఆటోమోటివ్ పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు మరియు అకాడ మీషియన్లు పాల్గొని వాహన రూపకల్పన, మోడల్ అభివృద్ధి, పని తీరు విశ్లేషణ, సిమ్యులేషన్ ఆధారిత టెస్టింగ్, భద్రతా ప్రమాణాలు, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వంటి ముఖ్య అంశాల పై విలువైన సాంకేతిక సెషన్లను అందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ ఇ.ఇ.ఇ. విభాగాధిపతి డా.కె.పి. ప్రసాద్ రావు, కళాశాల డైరెక్టర్ డా. దత్తాత్రేయశర్మ, సెక్రటరీ వినయ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మరియు వివిధ విభాగాధిపతులు ,అధ్యాపకులు పాల్గొన్నారు...

## మన డబ్బులు - మన లెక్కలపై అవగాహన శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం వెలుగు మండల మహిళ సమైక్య నందు మన డబ్బులు మన లెక్కల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏవో ప్రసాద్ సార్ హాజరయ్యారు, ప్రభుత్వం చేపట్టిన మన డబ్బులు మన లెక్కల యాప్ ద్వారా ప్రతి మహిళ యొక్క పొదుపులు అప్పులు తిరిగి చెల్లింపులు పూర్తిగా పార దర్శకంగా ఉంటాయని సంఘాల్లో ఎటువంటి అవక తవకలు జరగకుండా మన డబ్బులు మన లెక్కల యాప్‌చాలా ఉపయోగకరంగా ఉంటదని ప్రసాద్ తెలియపరిచారు. ఈ నారీలకు సంఘ పుస్తక నిర్వహణ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఏపీఎం మాట్లాడుతూ..ఈ స్వయం సహాయ సంఘాల ద్వారా ప్రతి మహిళ ఆర్థిక సామాజిక ఆరోగ్య విషయాల్లో గొప్ప మార్పు వచ్చిందన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ద్వారా ఒకపెద్ద ఆదాయ వనరు ఉండాలని తెలియపరిచారు. ఈ శిక్షణ కార్యక్రమమునకు మహిళా మండల అధ్యక్షులు భూలక్ష్మి, సంఘమిత్రలు, ఈనారీలు, సీసీలు పాల్గొన్నారు...





## కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు కోటి రూపాయల ఎంపీ నిధులు కేటాయిస్తాం

### తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును ఎంపీ గురుమూర్తి నీ కలిసిన కలత్తూరు గ్రామస్తులు

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

తిరుపతి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) నేడు తిరుపతి జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో దిశ కమిటీ చైర్మన్ హోదాలో తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలు చర్చకు వచ్చాయి. ఇందులో ప్రదానంగా వర్షాకాలం చెరువు కట్టలు బలోపేతం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఎంపీ కోరారు. కలత్తూరులో జరిగిన సంఘటనలు మరెక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. కలత్తూరు గ్రామ పునరుద్దరణకు 1 కోటి రూపాయల ఎంపీ నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలలో జరిగిన నష్టానికి సరైన పరిహారం అందించాలని ఎంపీ సూచించారు. ఈ వరదలో గ్రామంలోని అందరి ఇళ్లలోని గ్యాసు సిలిండర్లు కూడా కొట్టుకు పోయాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు సిఎస్ఆర్ కింద వారికి మరలా సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. దళితులు, వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నివసించే గ్రామాలను అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కోసం వెచ్చించవలసిన రూ.10 కోట్ల నిధులను ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాధు, శరత్, జయ కుమార్, బాబు, ఆరువేల, రమేష్, రామ్ రాజ్, మహేష్, కపిల్, అరుణాచలం, చంద్ర, గుణ, శివ సాగర్, స్టాలిన్, అఖిల్, కలతూరు గ్రామస్తులు కలెక్టర్ ను ఎంపీ గురుమూర్తి నీ కలిసిన వారిలో ఉన్నారు.





## మొబైల్ డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి నగరంలోని మంగళం రోడ్డులో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు, సెల్ ఫోన్ వినియోగిస్తూ ద్విచక్ర వాహనాలు నడపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ తనిఖీలలో 22 ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. చరవాణి వినియోగిస్తూ వాహనం నడుపుతున్న పది ద్విచక్ర వాహనాలపై, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న మరో పది వాహనాలపై, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుతున్న రెండు వాహనాల పై కేసులునమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మోటార్ వాహనాల సెక్షన్ 184 ప్రకారం మొబైల్ ఫోన్ డ్రైవింగ్ చేసేవారికి మొదటిసారిగా 1500 మరియు రెండవసారి అదే వాహనాన్ని వినియోగిస్తూ మొబైల్ డ్రైవింగ్ చేసిన పక్షంలో రూ.10,000 వరకు అపరాధ రుసుము ఉంటుందని తెలియజేశారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీమతి అతికా నాజ్ మాట్లాడుతూ మొబైల్ డ్రైవింగ్ చేసే వారి డ్రైవింగ్ లైసెన్స్ లను మూడు నెలల వరకు సస్పెండ్ చేయటానికి సిఫారసు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి స్వర్ణలత పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను ఎంపీ ద్వారా కలెక్టర్ దృష్టికి దామోదర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం వైసిపి జిల్లా ఎస్ఇసి సభ్యుడు రాజకీయంలో సుదీర్ఘ అనుభవం ఉన్నటువంటి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి కుటుంబానికి ఆత్మీయుడు, వెన్నెముక లాంటివాడు సీనియర్ రాజకీయ నాయకుడు కొడవలూరు. దామోదర్ రెడ్డి శనివారం తిరుపతి కలెక్టరేట్లో జరిగిన దిశ సమావేశానికి వైసీపీ ఎంపీ ఎం గురుమూర్తితో కలిసి హాజరయ్యారు. వాకాడు మండలంలో కొద్ది రోజుల క్రితవే జనరల్ బాడీ మీటింగ్ లలో చర్చించినటు వంటి పలు సమస్యలను అర్జీ రూపంలో ఎంపీ గురుమూర్తికి క్లుప్తంగా వివరించారు. మండలంలోని తీర





ప్రాంతంలో ఉన్నటువంటి పూడి రాయిదొరువు పంచాయతీలోని గ్రామాలకు జీవనాధారము కోసం సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా నుండి త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో మంజూరైన రెండు కోట్ల 90 లక్షల మొనపాలెం నుండి చిన్న తోట వరకు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని మండల పరిధిలోని 15 నూతన అంగన్వాడిభవనాలకు గాను ఎన్ఆర్ఈజీఎస్ నిధులను వెంటనే మంజూరు చేయాలని విన్నవించుకున్నారు. వాకాడు మండల ప్రజల సమస్యల అర్జీను ఎంపీ గురుమూర్తి ద్వారా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ స్వీకరించి పరిశీలించి తక్షణమే స్పందిస్తూ ట్రాన్స్కో వారికి సమస్యను పరిష్కరించమని ఆదేశించారు. తీర ప్రాంత రోడ్డు నిర్మాణ పనులు, నూతన అంగనవాడి భవన నిర్మాణాల వ్యయం త్వరలోనే విడుదల చేస్తున్నట్టు చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజల వైపు నిలబడి ప్రజా సమస్యలను తీర్చడానికి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన కొడవలూరు దామోదర్ రెడ్డికి ప్రజలు, మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు...

# 'మీ భద్రత – మీదే బాధ్యత'

- గుంతల వద్ద..హెచ్చరికగా కర్రలు నాటుతున్న స్థానికులు.! • ప్రయాణికులారా రాత్రిపూట బీ అలెర్ట్!
- కోట మండలం కోట - కొత్త చెరువు మార్గంలో లోతైన గుంత • కోట గ్రామ సచివాలయం -1 వద్ద రోడ్డు పై ప్రమాదకరంగా గుంత • పట్టింపు లేని ఆర్ అండ్ బీ అధికారులు..ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు
- నిధులు మంజూరైనా జాప్యమే.. ప్రజల ఆగ్రహం, ప్రయాణికుల విమర్శలు
- రోడ్డు నిర్మించండి మహాప్రభో.. ప్రజలు, ప్రయాణికుల వేడుకోలు



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట పట్టణంలో వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరాలంటే తలకుహెల్మెట్ ధరిస్తే సరిపోదు. మార్గంలోని గుంతలు, రక్షణ గోడలుగమనిస్తూ ప్రయాణించాల్సిందే. ఆర్అండ్బీ అధికారులు రోడ్లమరమ్మత్తుల గూర్చి అస్సలు పట్టించుకోక పోవడంతో ఆయా గుంతల వద్ద స్థానికులు కర్రలకు గోతాలు కట్టి గుంతల్లో నాటి హెచ్చరికగా చూపుతున్నారు. పగలు సంగతి సరే రాత్రియితే దగ్గరికి వచ్చే వరకు ఈ కర్రలు కనబడక అదుపు తప్పి గాయపడుతూనే ఉన్నారు. కోట మండలంలోని కోట పట్టణం కొక్కుపాడు మార్గంలో పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు పై గుంతపడింది. అత్యంత ప్రమాదకరంగా మారింది. గుంత పూడ్చివేతకు చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్నో ఏళ్లుగా ఈ మార్గం అధ్వాన్నంగా తయారయ్యింది. రోడ్డు నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ఐస్ ఫ్యాక్టరీ వద్ద పెద్ద గుంట ఏర్పడింది. వర్షా కాలంవస్తే ఈ దారిలో ప్రయాణం ప్రమాదకరమే. కోటలో ఎక్కడైనా భవనాలను కూల్చినప్పుడు ఆ శిథిలాలతో ఈ పెద్ద గుంటను పూడ్చి చదును చేసి కాలం వెల్ల తీస్తూ వచ్చేవారు. మళ్ళీ వర్షా కాలం వస్తే షరా మామూలే! రోజూ ప్రమాదాలే! చిల్లకూరు మండలం కనుపూరు ముత్యాలమ్మ తల్లి దేవస్థానానికి దూరపు ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ గుంతలు గమనించక అదుపు తప్పి గాయపడిన సందర్భాలు ఎన్నో. కొక్కుపాడు, వంజివాక గ్రామాల మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో మరోచోట లోతైన గుంత ఏర్పడింది. అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలే ఓ కర్రకు గోతాం కట్టి గుంతలో పెట్టి వాహనాదారులకు ప్రమాద హెచ్చరికగాఏర్పాటు చేశారు. కోట సచివాలయం –1 వద్ద ఏర్పడిన లోతైన గుంతలో స్థానికులు ముళ్ల కంపనునాటి నివారించే ప్రయత్నం చేసారు. కోటలోని దాదరాయిగుంట నుండి కొత్త చెరువు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా అధికారులు జాప్యం చేస్తున్నారు. త్వరగా రోడ్డు నిర్మాణం మొదలుపెట్టాలని లేని పక్షంలో గుంతలను పూడ్చి తమ ప్రాణాలను కాపాడాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు...

# టిడిపి నేత మారం రెడ్డి శ్రీధర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొరువు కట్ట గ్రామానికి చెందిన మారం రెడ్డి శ్రీధర్ రెడ్డిని గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ శుక్రవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో చెన్నైలో చికిత్స పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు షేక్.జలీల్ అహ్మద్, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..శ్రీధర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరికి టీడీపీ అండగా ఉంటుందన్నారు...

# 69వ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల, బాలికల హాకీ టోర్నమెంట్

- హాకీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని
- జాతీయ హాకీ క్రీడాకారిణి రజిని హాజరు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తురక అమరనాథ్ – తిరుపతి

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన జిల్లా విద్యాశాఖ అధికారి, శాప్ డైరెక్టర్, మండల స్థాయి అధికారులు, పాఠశాల హెడ్ మాస్టర్, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. ముందుగా జ్యోతి ప్రజలను చేసి జండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, రజనీ. అనంతరం బాలికల చేసిన నృత్యాలను తిలకించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. హాకీ టోర్నమెంట్ కు విచ్చేసిన బాల బాలికలను ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..మెగా డీఎస్సీ లో స్పోర్ట్స్ కోటా ద్వారా 450 మందికి ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం కల్పించింది. ఆంధ్ర రాష్ట్రంలో క్రీడాకారులకు ఏ రకంగా ప్రోత్సహిస్తుందో తెలపడానికి ఇది ఒక నిదర్శనం. చంద్రగిరి ప్రభుత్వ బాలుర గ్రౌండ్ లో మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నిస్తా..గత వైసిపి పాలనలో క్రీడాకారులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోగా.. యూనిఫాంలో కూడా ఇవ్వలేని దుస్థితి. హాకీ టోర్నమెంట్ కోసం 13 జిల్లాల నుండి వచ్చిన ప్రతి విద్యార్థికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వంలో క్రీడాకారులకు మంచి ప్రోత్సాహంతో పాటుగా సముచిత గౌరవం కల్పిస్తుంది. విద్యార్థులు ప్రతి ఒక్కరు మంచిగా ఆడి ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చాలి. రాష్ట్రానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే. టోర్నమెంట్ కు వచ్చిన అతిథులకు జ్ఞాపికలను అందించి గౌరవించిన ఎమ్మెల్యే. అనంతరం క్రీడా ప్రాంగణంలో హాకీ ఆడి టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులతో పాటుగా..మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు...

# రైతన్న మీకోసం కార్యక్రమం

## -నవంబర్ 24 నుండి డిసెంబర్ 3 వరకు రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహణ-జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ మరియు ఇతర అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి డిసెంబర్ 3 వరకు రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖల సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, ఆదర్శ రైతు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులు, నీటి వినియోగదారుల సంఘ సభ్యులు మరియు మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అందచేయబడుతున్న పథకాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, (సాంకేతిక సాగు), వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ప్రపంచ మార్కెట్ గురించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. రబీ 2024 – 25 మరియు ఖరీఫ్ 2025 లో సాగు చేసిన పంటల గురించి రైతుల నుండి అభిప్రాయ సేకరణ, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులని మొగ్గు చూపేలా వివరించడం , రైతులను నూతన సాంకేతిక విధానాలు ఆచరించేలా చర్యలు తీసుకోవడం, రైతులచే ఏపిఏఐఎంఎస్ ఫార్మర్ యాప్ నందు నమోదు చేయించడం మరియు రైతుల వద్ద ఉన్నటు వంటి వ్యవసాయ పనిముట్ల వివరాలు మరియు మార్కెటింగ్ సౌకర్యాల గురించి వివరాలు సేకరించడం మొదలగు కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. కావున ప్రతి రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ అమూల్యమైనటువంటి సూచనలు, అభిప్రాయాలు తెలియ పరచవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి : సిఐటియు డిమాండ్

## - కార్యక్రమంలో వెలుగు రమేష్, దేశాండి అరుణాచలం



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను జారీ చేసిన వాటిని వెంటనే రద్దు చేయాలనీ జిల్లా నాయకులూ వెలుగు రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో లేబర్ కోడ్లకు వెతిరేకంగా నిరసన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు రమేష్ మాట్లాడుతూ లేబర్ కోడ్లోని సారాంశం ఏమిటంటే ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీని లే ఆఫ్ చేయాలన్నా లేదా లాకౌట్ చేయాలన్నా 100 మంది అంతకు మించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వం అనుమతి తీసుకోవాలన్నారు. కానీ ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారు అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు, కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చన్నారు. ఈ విధంగా ఫ్యాక్టరీలను, కంపెనీలను, మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారు. ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేటర్లకు చాలానే అందిస్తున్నారు. అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకించాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం జారీ చేసి ఉన్న ఈ నాలుగు లేబర్ కోడ్ల సారాంశం ఏమిటంటే కార్మికులను కట్టు బానిసలుగా చేయాలనేదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని స్పష్టంగా కనిపిస్తుంది ప్రభుత్వం కార్మికులను కాపాడవలసి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం కార్మికులను కాపాడడం కాదు కదా వారిని అనచి వేస్తున్నదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేటర్లకు, కార్మికులను అప్పగించాలన్నదే లేబర్ కోడ్ల సారాంశమన్నారు. అంతే కాకుండా ఇకపై కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు జీతభత్యాల మీద కూడా కార్మికులకు భద్రత ఉండదు, మొత్తం మీద శ్రమ దోపిడి చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఇలాంటి లేబర్ కోడ్లను జారీ చేసిందన్నారు. ఇకనైనా సదరు మోడీ ప్రభుత్వం ప్రస్తుతం జారీ చేసిన లేబర్ కోడ్లను ఉపసంహరించుకోకపోతే పోరాటం ఉదృతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశాండి అరుణాచలం, కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయభాస్కర్, భావన నిర్మాణ కార్మిక సంఘ కార్యదర్శి తిరుమలరెడ్డి, ఎలుమలై రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సానిటరీ వర్కర్లు కర్పగం, చిలకమ్మ, శివ, శాంతి, కౌసల్య, శాంతి, సోము మిరియమ్మ, దేవా తదితరులు పాల్గొన్నారు.

# చక్రేశ్వరులకి వెండి కిరీటం బహుకరణ



ప్రజాభూమిప్రతినిధి – శ్రీకాళహస్తిటౌన్

పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో శ్రీకాళహస్తి ఆలయానికి అనుబంధంగా కొలువై ఉన్న శ్రీ చక్రేశ్వర స్వామికి 4 లక్షల రూపాయలు విలువగల వెండి కిరీటాని పట్టణానికి చెందిన వై వెంకటస్వామి యాదవ్ శనివారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా స్వామివారికి అందజేశారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాల అనంతరం చక్రేశ్వర స్వామికి అలంకరించారు ఈ సందర్భంగా వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆలయానికి వెండి కిరీటం అందజేయటం చాలా సంతోషంగా ఉందని స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటస్వామి యాదవ్ కుటుంబ సభ్యులు స్వప్న హరీష్ మన్నెంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నిర్వహణపై కార్మికులకు శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:

వివిధ రకాల వ్యర్థాల సేకరణ,నిర్వహణపై పారిశుద్ధ్య కార్మికులు సరైన అవగాహన కలిగి ఉండాలని నగరపాలక ఆరోగ్యాధికారి డా.పి లోకేష్ చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో శనివారం నగరపాలక పరిధిలోని పారిశుధ్య కార్మికులకు నగరపాలక సమావేశ మందిరంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంహెచ్వో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వ్యర్థాల సేకరణలో పారిశుద్ధ్య కార్మికులే ఎంతో కీలకమని, తడి, పొడి వ్యర్థాలతో పాటు ప్రమాదకర ఇతర వ్యర్థాలను తగిన జాగ్రత్తలతో సేకరించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు తగిన రక్షణ పరికరాలను ఉపయోగించాలని, పీపీఈ కిట్లను వినియోగించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. వ్యర్థాల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు,మెళకువలు,రక్షణ పరికరాల వాడకంపై ఏఐఐఎల్ఎస్జీ రిసోర్స్ పర్సన్స్ డా.శ్రీనివాస్,రమాదేవి లు అవగాహన కల్పించారు. కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



# కామాటి వీధి సెంటర్‌లో జనసేన జెండా ఎగురేద్దాం

## సరదాగా చాయ్ విత్ జనసైనిక్స్



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్

నెల్లూరు జిల్లా 47వ డివిజన్, నెల్లూరు సిటీలో జనసేన పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా చేరి కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పై సత్వరవేస్పందిస్తున్న తీరుని ప్రతి గడపకీ వివరిస్తూ..ప్రజా సమస్యలకు అండగా నిలబడతాం. అంటూ జనసేన పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ నాయకుల సమక్షంలో పార్టీలో చేరి జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేద్దాం అనే జనసైనికుల సంకల్పంతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ కామాటి వీధిలో స్థలాన్ని పరిశీలించారు. అనంతరం నెల్లూరు నగరంలోని ఒక కార్యకర్తకు ఆపరేషన్ నిమిత్తం అయినా ఖర్చులకు సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ కి మున్సిపల్ శాఖా, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు.నారాయణ, దృష్టికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అదే డివిజన్లో రోడ్ మీద పండ్ల వ్యాపారం చేస్తున్న ఒక పెద్దావిడకి కూటమి ఎమ్మెల్యే తరపున ఉచితంగా పంపిణీ చేస్తున్న బండ్ల విషయమై అప్లికేషన్ ని ఫార్వర్డ్ చేసి బండి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల.కిషోర్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, 46వ డివిజన్ నాయకులు గురవయ్య, 47వ డివిజన్ జనసైనికులు, కే.కార్తీక్, ఏ.బాలగోపాల్, టి.చెంగయ్య, పురుషోత్తం, కే.రమేష్, పి.శ్రీనివాసులు, జి.నరేష్, ఏ.సుబ్రహ్మణ్యం ఆచారి, ఇ.నాగూర్ ఆచారి, వి.ముని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు...

# ఎస్.ఏ.ఎల్.సి పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు ఎస్.ఏ.ఎల్.సి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు చదివేటప్పుడే ఉన్నత చదువుల పై దృష్టి పెట్టాలని బిజెపి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లి.ప్రసాద్ అన్నారు. శనివారం వాకాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎస్.ఏ.ఎల్.సి.ఈ.ఎఫ్ హై స్కూల్లో దాతల సహకారంతో వల్లి.ప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లలకు ప్యాడ్లు పెన్నులు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చిన్న వయసులోనే చదువు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. సాయిప్రసాద్ ఇప్పుడు పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతునందువలన విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని ఆయన అన్నారు. ఎస్సై నాగబాబు మాట్లాడుతూ.. పిల్లలు విద్యతో పాటు అనేక క్రీడా రంగాల్లో కూడా ఆసక్తి చూపాలన్నారు. మహిళలు అనేక రంగాలలో పోటీపడి ప్రపంచ దేశాలలో అత్యున్నత స్థాయిలో ఉన్నారన్నారు. విద్యతోనే అభివృద్ధి చెందాలన్నారు. అధికారులు తాసిల్దార్ ఎంపీడీవో, సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..వల్లి ప్రసాద్ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు వారు అభినందించారు. వల్లి ప్రసాద్ మాట్లాడుతూ..2008 సంవత్సరం నుంచి దాతల సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు అంగన్వాడీ చిన్నారులకు ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందిస్తున్నానని అదేవిధంగా వృద్ధులైన పేద వారికి వైద్యుల ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దములను ఉచితంగా ఇవ్వడం కూడా జరిగిందని తర్వాత 2017లో న్యూఢిల్లీలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారిచే మహాత్మ జ్యోతిబాపూలే ఫెలోషిప్ అవార్డు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. దాతలు అందరూ కూడా ముందుకు వచ్చి పేద విద్యార్థులను ఆదుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో హిమ కుమార్, ఇరుగు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

## నేషనల్ లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం



### జూనియర్ సివిల్ జడ్జి ఎం చంద్రశేఖర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

రేపు నెల 13న నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేయబడుతాయని జూనియర్ సివిల్ జడ్జి ఎం చంద్రశేఖర్ రెడ్డి అన్నా రు.శనివారం స్థానిక కోర్టులో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల కోర్టులో డిసెంబర్ నెల 13వ తేదీన నేషనల్ లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్క రించబడుతాయ ని,సివిల్ క్రిమినలు చెక్ బౌన్స్ తగాదా కేసులు తో పాటు అన్ని రకముల రాజీ పడదగిన కేసులను పరిష్కరిస్తామన్నారు. కేసులకు సంబంధించి అత్య ధిక కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకో వాలని పోలీసులకు సూచించారు. సివిల్ క్రిమినలు చెక్ బౌన్స్ కేసులు పెట్టి కేసులు కూడా జాతీయ లోక్ అలాదత్ లో పరిష్కరించబడునని తెలిపినా రు.ఈ లోక్ అదాలత్ కు సహకరించాలని,ఒకసారి లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారం అయితే సుప్రీంకోర్టు జడ్జిమెంట్తో సమానము అని ఆయన తెలిపారు. కక్ష దారులు ప్రజలు వారి కేసుల గురించి పరిష్కరించుకొనుటకు సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో అర్బన్ సీఐ సీతారామిరెడ్డి, రూరల్ ఎన్ వి రమణ, వేంపల్లి నరసింహులు, ట్రాఫిక్ సీఐ హాజీవలి,ఎస్సైలు రంగారావు ప్రవీణ్ కుమార్,గణమద్దిలేటి, ఎక్సైజ్, ట్రాఫిక్ పోలీస్ కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## నూనె గింజల ఉత్పత్తి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్

ప్రజాభూమి, పులివెందుల



నూనె గింజల ఉత్పత్తి పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా వ్యవ సాయ శాఖ జెడి చంద్ర నాయక్ అన్నారు.శనివారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయ సభా భవనంలో మండలంలోని కణం పల్లి, చిన్న రంగాపురం, పెద్ద రంగాపురం తదితర గ్రామాలలో వేరుశనగ పంట వేసే రైతులను పులివెందుల ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ (ఎఫ్ పి ఓ)ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా గుర్తించి వారిని ప్రోత్సహించే దిశగా వేరుశనగ చిరు సంచులను జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉచితంగా పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్ మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తి పెంచడమే జాతీయ నూనె గింజల పథకం ముఖ్య ఉద్దేశం అని ఆ దిశగా రైతులందరినీ ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా వేరుశనగ పండించే రైతులను ప్రోత్సహిస్తూ తద్వారా వారు పండించిన పంటలకు మంచి మార్కెటింగ్ విలువ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధం గా ప్రస్తుత రబి సీజన్ కు సంబంధించి పులివెందు ల సబ్ డివిజన్ వ్యాప్తంగా వేరుశనగ పంటవేసే రైతులను గుర్తించి తద్వారా ఆయా గ్రామాల రైతులకు ఆధునిక సాగు వ్యవసాయ పద్ధతులను మరియు సస్యరక్షణ పద్ధతులను వివరించారు. అదేవిధంగా వేరుశనగ పంట పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో వివిధ రకాల క్రిమిసంహారక మందులు ముఖ్యంగా వేప నూనె, జింకు, జిప్సం ఇవ్వడం జరుగుతుంద న్నారు. కావున రైతులంద రూ తప్పనిసరిగా వేరుశనగ పంట సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్రా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి కమ్యూనిటీ సస్టైనబుల్ అగ్రికల్చర్ ఎన్జీవో ఆదినారాయణ, జనార్ధన్, ఎఫ్ పీ ఓ అంకిరెడ్డి, మండల వ్యవసాధికారులు చెన్నారెడ్డి, రమేష్, రైతులు ,రైతు సేవ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెలకువలు పాటిస్తే అరటిలో నాణ్యమైన గెలల దిగుబడి

### జిల్లా ఉద్యానవన అధికారి సతీష్

ప్రజాభూమి,పులివెందులటౌన్

అరటి పంటలో సరైన మెలకువలు పాటిస్తే నాణ్య మైన గెలల దిగుబడి లభిస్తుందని జిల్లా ఉద్యానవ వన అధికారి సతీష్ రైతులకు సూచించారు శనివారం మండలంలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలో జిల్లా ఉద్యానవన అధికారి సతీష్, పులివెందుల ఉద్యానవనాధికారి రాఘవేంద్ర రెడ్డి తో కలిసి రైతుల అరటి పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరటిలో పండు పరిమాణం నాణ్యత పెంచేందుకు గెలలలోని ఆఖరి అస్తం విచ్చుకున్న 5వ రోజున, 15వ రోజున సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి గెలలపై పిచికారి చేయాలన్నారు. అలాగే చిన్న రంధ్రాలు ఉన్న తెల్లని పారదర్శక పాలిథిన్ సంచుల ను గెలలకు తొడగడం వలన పండ్ల యొక్క పరిమా ణం పెరిగి లేత ఆకుపచ్చ రంగులో ఆకర్షణీ యంగా తయారై నాణ్యమైన గెలలు వేయడం వలన విదేశాలకు ఎగుమతి చేయుటకు అనుకూలంగా ఉంటుందన్నారు. అలాగే అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పథకంలో భాగంగా నాణ్యత పరిమాణాలు పెంచుతూ ఎగుమతి చేసుకునే విధంగా ఉద్యాన శాఖ వారు అరటి రైతులకు పెద్ద ఎత్తున రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఒక హెక్టారుకు యూనిట్ ధర 55వేలగా నిర్ణయించడం జరిగింద ని,ఇందులో 50 శాతం రాయితీతో 25,500 రూపాయలు రైతులకు సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. కావున వైయస్సార్ కడప జిల్లాలోని అరటి రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



శ్రీ సత్యసాయి హయ్యర్ లెర్నింగ్ సంస్థలో పట్టభద్రులకు పట్టాలు అందచేసిన ఉప రాష్ట్రపతి

## విద్యలో 2047 నాటికి భారత దేశం నెంబర్-1 స్థానంలో ఉంటుంది

### స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము/శ్రీ సత్య సాయి జిల్లా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం పుట్టపర్తి లోని ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీ సత్యసాయి హయ్యర్ లెర్నింగ్ సంస్థ స్నాత కో త్సవంలో భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ పట్టభద్రులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. విద్యలో 2047 నాటికి భారత దేశం నెంబర్-1 స్థానంలో ఉంటుందని, పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యుత్స వాల్లో పాల్గొన్నారని, శ్రీ సత్యసాయి బాబా ఎంతటి శక్తిమం తులనేది దీని ద్వారా అర్థమవు తుందని అన్నారు.రాజకీ యాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించింది.. దీనిని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నాన న్నారు. కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే తనకు కలుగుతోందన్నారు. ఇంకా ఉపరాష్ట్ర పతి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "ఏ యూనివర్సిటీలోనూ కన్పించినంతటి క్రమశి క్షణ, నిబద్ధత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుంది.కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చొవడం ఎక్కడా చూడలేదు. పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు... యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు. ఉచి తంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అం దివ్వడం గొప్ప విషయం. ప్రపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట... భారతదేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట.. దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. ఇన్నోవేషన్లకు కేంద్రంగా...సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారు. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు... ఎంత మంది మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్నిస్తోంది.శ్రీ సత్యసాయి బాబా సూత్రాలను దేశ విదేశాలకు తీసుకెళ్లడానికి ఇక్కడ చదువుకున్న విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు.రీసెర్చ్ రంగానికి ఎక్కువ నిధులు వినియోగించాలి.. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. కోవిడ్ కు టీకాలను కనుగొంది మన భారత దేశమే... దీన్ని మన దేశంతో పాటు... వివిధ దేశాలకు ఫ్రీగా ఇవ్వడమనేది నరేంద్ర మోదీ అచీవ్మెంట్. పాదాలకు నమస్కారం చేయడం మన సం స్కృతి... కానీ విదేశాల్లో ఈ సంప్రదా యం లేదు. కానీ నరేంద్ర మోదీ ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ కాళ్లకు నమస్కారం పెట్టారు. ఇది నాకు చాలా ఆశ్చర్యానికి గురి చేసింది. 100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేసింది... అందుకే పాదాభివందనం చేశా నని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారు..భారత మాత శక్తిమంతమైనదే కాదు... దయగలిగి



నది కూడా... దయతో లేకుంటే... ఎంత శక్తి ఉన్నా నిరర్థకమే. విదేశాల్లో కూడా కొన్ని టీకాలు తయారు చేశారు... కానీ వారు ఎక్కువ ధరకు 7500 డాలర్లకు అమ్మాలని భావించారు... కానీ ప్రధాని మోదీ ఏనాడూ కోవిడ్ టీకాలను అమ్మాలని అనుకోలేదు... అందుకే ప్రధాని మోదీ ఇవాళ గ్లోబల్ లీడర్ గా ఎదిగారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచింది. ఆధునిక విధానాలను పాటించాలి... సంప్రదాయాలను పాటించాలి.మన కోసం మనం బతకడంతో పాటు... ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారింది... నో టూ డ్రగ్స్ అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలి. సత్యసాయి బాబా సిద్ధాంతాలు.. సూత్రాలే నిజమైన విద్య" అని తన ప్రసంగాన్ని ముగించారు.

## లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

### -సిఐటియూ నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించా లని సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్.పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిఫికే షన్ వ్యతిరేకిస్తూ సిఐటియూ అధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం నిరసన తెలిపారు. ఈ సం దర్భంగా లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి లు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో ఉన్న లేబర్ చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. దీని ద్వారా కార్మికులకు ఉన్న చట్టాలు లేకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని అందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల ద్వారా 8 గంటల పని విధానాన్ని అమలు చేశారని, ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు దేశంలో, రాష్ట్రంలో 13 గంటల వరకు కార్మికులతో పనిచేయించుకోవచ్చని, ఈ విధానం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగు తుందని, కార్మికులతో యంత్రాల తరహాలో పని చేయించుకోవడానికి పెట్టుబడిదారులు ప్రయత్నం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దుచేసి, గతంలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సదాశివా రెడ్డి, పట్టణ కన్వీనర్ రాము, మున్సిపల్ యూనియన్ నాయకులు మురళి, కృష్ణమూర్తి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాట్లు

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్రా నాయక్

ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ 2 రైతు సేవ కేంద్రాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంగా కేటాయించిన అనంతరం జిల్లా వ్యవసాయ సమితి సంచాలకులు చంద్రా నాయక్ శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ జెడిఎ చంద్రా నాయక్ మాట్లాడుతూ వేంపల్లి మండలంలో మూడు గ్రామాలలో సుమారు 700 మంది రైతులు వెయ్యి ఎకరాలలో వరి పంటను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా కుమ్మరాంపల్లి, ఇడుపులపాయ గ్రామాలు మరియు అలిరెడ్డిపల్లి గ్రామాలలో వరి పంటను సాగు చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి పంట పండించే రైతుల కోసం వరి ధాన్యం సేకరణకు ఇడుపు లపాయ 2 రైతు సేవా కేంద్రం ను కొనుగోలు కేంద్రంగా కేటాయించి తద్వారా వరి పండించే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాట్లను చేయడం జరిగింది. ఇందులో భాగంగా వరి ధాన్యం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కు రూ.2389 రూపాయలు మరియు సాధారణ రకం క్వింటాల్ రూ.2369 రూపాయలు గాను ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా తేమ శాతం 17 శాతానికి మించరాదని మరియు చెత్త, రాళ్ళు మరియు తాలు ఒక శాతానికి మించరాదని చెడిపోయిన మరియు రంగు మారిన విత్తనాలు ఐదు శాతానికి మించరాదని పరిప క్వానికి రాని మరియు వంకర తిరిగిన గింజలు మూడు శాతానికి మించకూడదని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు. మరియు తదుపరి సూచనలు సలహాలు కొరకై సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి వరి పండించే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కడప జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు చంద్రా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, తహసిల్దార్ హరినాథ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మల్లికార్జున, రైతు సేవా కేంద్రాల సిబ్బంది సురేఖ మరియు శివ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని నంది సర్కిల్ సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలాజీ గురుస్వామి, భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో గత తొమ్మిది సంవత్సరాలుగా అయ్యప్ప మాలధారులకు అన్నదానాన్ని నిర్వహి స్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అన్నదాన కార్యక్రమూ దాతల సహకారంతో ఈ నెల 22 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని అయ్యప్ప మాలధారులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సూచించారు. అనంతరం అన్నదాన దాత ఎన్.సత్యనారాయణ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప మాలధారలు పాల్గొన్నారు.

## రేగాటిపల్లిలో త్రాగునీటిని వాటర్ ప్లాంట్ ప్రారంభించిన చిలకం దంపతులు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం మండలం రేగాటిపల్లి గ్రామంలో శనివారం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి ఛాయాదేవితో కలిసి పర్య టించారు. ఈ సందర్భంగా రేగాటిపల్లిలో స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలన్న లక్ష్యంతో చిలకం మధుసూదన్ రెడ్డి చొరవతో గ్రామంలో త్రాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీంతో వాటర్ ప్లాంట్ పూర్తయిన నేపథ్యంతో చిలకం మధుసూదన్ రెడ్డి సతీమణి చిలకం ఛాయాదేవితో కలిసి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా చిలకం మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజల కొరకు నూతన వాటర్ ప్లాంట్లను ప్రారంభించడం సంతోషక రంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ ప్లాంటు ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు లభిస్తుందని తద్వారా ప్రజల ఆరోగ్యం మరియు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి ఒక్క హామీలను నెరవేర్చుకుంటూ పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన వీర మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## స్థలము ఉండి ఇల్లు కట్టుకునే వారికి ఈనెల 30న చివరి అవకాశం..మహేష్ చౌదరి

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్థలము ఉండి ఇల్లు కట్టుకునే వారికి ఈనెల 30వ తేదీ చివరి అవకాశం అని ధర్మవరం నియోజకవర్గ కస్టర్ ఇన్చార్జ్ మహేష్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.

కావున గ్రామపంచాయతీలోని గ్రామ కమిటీ అధ్యక్షులు టిడిపి నేతలు సమన్వయంతో హౌసింగ్ లబ్ధిదారుల చేత వెంటనే ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు.

అదేవిధంగా గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా పొజిషన్ సర్టిఫికెట్లు తెప్పించుకోవా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. సింగిల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయ సారధి, ఏలుకుంట్ల రమణ, చింతలపల్లి ఉపసర్పంచ్ నాగేంద్రప్రసాద్, రామకృష్ణ, అమర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

ప్రజాభూమి



# టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యత : మంత్రి రామానాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పేదలు, మహిళల సొంతింటి కల టిడ్కో గృహాలే నా తొలి ప్రాధాన్యతని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు పట్టణంలో కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. స్వయంగా మోటార్ సైకిల్ నడుపుతూ అధికారులు, కూటమి నాయకులతో కలిసి తిరిగారు. ఆయా పనులు పై అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పేదల సొంతింటి కల తీర్చేలా టిడ్కో గృహాల పనులపై ప్రత్యేక దృష్టి సాధించానని... అందులో భాగంగా కొద్దిపాటి అసంపూర్తిగా నిలిచిన గృహాలను పూర్తి చేసి అందజేయడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన గృహాలను అధికారంలోకి వచ్చిన



వైసీపీ ప్రభుత్వం తాకట్టుపెట్టి నిధులను మళ్లించింది అన్నారు. ప్రతి లబ్ధిదారునికి ఆరు లక్షలతో గృహాలను టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం ఆరు లక్షల అప్పు నెత్తిన పెట్టిందన్నారు. టిడ్కో గృహాల కాలనీ ప్రాంతంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేలా ప్రాధాన్యత క్రమంలో పనులు జరుగుతున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి 12.60 కోట్లు మంజూరు అయితే దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో పూర్తికాకపోగా జరిగిన కొద్దిపాటి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా జరిగాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఆరోగ్య పరంగా నాణ్యమైన సేవలందెల కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రి పనులను గాడిలో పెట్టామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ భవనం, ముస్లిం షాదీ ఖానా, క్రిస్టియన్ బర్రెలగ్రౌండ్, అబ్దుల్ కలాం పార్క్, రామగుండం ఉద్యానవనం వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, బోనం నరసయ్య ధనాన్ని సూర్య ప్రకాష్ అల్లంతాతాజి మహమ్మద్ జానీ వల్లభ శ్రీనివాస్ మండల రాంప్రసాద్ కిలారి రామారావు ముప్పిరి సత్యనారాయణ కొల్లు ఉదయ పవన్ మండాది అవినాష్ బందెల భాస్కరరావు మామిడి శెట్టి పెద్దిరాజు ముట్టబత్తుల దొరబాబు మల్లంపల్లి పకీర్ బాబు అంగర చిన్న తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేయాలి

పోలవరం ఎమ్మెల్యే – బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు పిలుపునిచ్చారు. ఈ నెల 24వ తేదీ సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐ.యస్ జగన్నాధపురం కార్యక్రమాన్ని ఘనవిజయవంతం చేయండి %–% పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారకాతిరుమల మండలం ఐ.యస్ జగన్నాధపురం గ్రామానికి విచ్చేసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దర్శనం చేసుకోనున్నారని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు అందరూ ఏకతాటిపై పనిచేసి ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఐ.యస్ జగన్నాధపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు చేరవేయడంలో ఈ పర్యటన కీలకమన్నారు.

## డిగ్రీ కాలేజీ కీ స్పోర్ట్స్ కిట్ వితరణ టిడిపి నాయకులు - జుజ్జూరి బాబ్జి



ప్రజా భూమి ప్రతినిధి – కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావడం శుభ పరిణామం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఆడమిల్లి గ్రామానికి చెందిన కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ జుజ్జూరి బాబ్జి కళాశాల సి.పి.డి.సి సెక్రెటరీ గూడపాటి కేశవరావు తో కలిసి నేడు విద్యార్థులకు "స్పోర్ట్స్ కిట్" అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వర రావు స్పోర్ట్స్ కిట్ అందించిన బాబ్జి ని అభినందించారు. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి విద్యతో పాటు శారీరక దారుఢ్యానికి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ఆవశ్యకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరాకుమారి, ధారా వతు మల్లేష్,బి.రాజు, ఎం విజయకృష్ణ, సిబ్బంది కుమార్‌రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాక్ ఎమ్మెల్యే మణికంఠకు అభినందనలు : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు



బాలలకు కేవలం పుస్తకంశాలు మాత్రమే కాకుండా చట్టసభలు, వాటి పని తీరు, సామాజిక అభ్యున్నతి, మారుతున్న టెక్నాలజీ, రాజకీయాలు, ప్రభుత్వ వ్యవస్థల పనితీరు, రాష్ట్ర అభివృద్ధి వంటి అంశాలపై సైతం వారికి అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. బాలల్లో చట్టసభల గొప్పతనం, వాటి పనితీరుపై అవగాహన కల్పించేందుకు యువ నాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రూపొందించిన బాలల మాక్ అసెంబ్లీకి దెందులూరు నియోజకవర్గంలో జరిగిన మండల స్థాయి పోటీల్లో అన్ని రంగాల్లో ప్రతిభ చాటి మాక్ అసెంబ్లీకి నియోజకవర్గస్థాయి విజేతగా దెందులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థి సలాది నాగ వెంకట సాయి మణికంఠ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం దెందులూరు ఎమ్మెల్యే మాక్ అసెంబ్లీలో దెందులూరు నియోజకవర్గం తరఫున బాల ఎమ్మెల్యేగా పాల్గొనబోతున్న మణికంఠను ప్రత్యేకంగా అభినందిస్తూ మిఠాయి తినిపించారు. అసెంబ్లీలోకి ఎమ్మెల్యేగా అడుగు పెట్టాలి అనేది ఎంతోమంది కలగా ఉంటుందని, తాము ఎన్నో సంవత్సరాలపాటు ప్రజల కోసం కష్టపడి ప్రజల్లో అభిమానాన్ని పొంది ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టామని కానీ ఈనాడు ఎనిమిదవ తరగతి విద్యార్థి మణికంఠ నియోజకవర్గం తరఫున బాల ఎమ్మెల్యేగా ఎన్నికయి మాక్ అసెంబ్లీలో అడుగుపెట్టనుండడం ఎంతో అభినందనీయమని, నియోజకవర్గస్థాయిలో జరిగిన అనేక పోటీల్లో ప్రతిభ చాటి మణికంఠ ఈ కార్యక్రమానికి ఎంపిక అవడం అభినందించదగ్గ అంశం అని, అందుకు మణికంఠకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ విజయ్ కుమార్, గ్రంధాలయ సహాయకులు గుల్లపల్లి వెంకటేశ్వరరావుతో పాటు బాలుడి తల్లిదండ్రులు సలాధి పోతురాజు, కల్పన పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దు చేయాలి




ప్రజా భూమి ప్రతినిధి – కుకునూరు

అనేక సంవత్సరాలగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే రద్దు చేయడం వాటి స్థానంలో లేబర్ కోడ్ ను తీసుకురావడం చాలా దుర్మార్గమని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్నం సాయికిరణ్ విమర్శించారు సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా లేబర్ కోడ్లు అమలు చేయడం నిరసిస్తూ మెయిన్ సెంటర్లో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలోనే కార్మిక వర్గం పోరాడి కార్మిక హక్కులు సాధించుకున్నదని అన్నారు స్వతంత్రం అనంతరం అనేక పోరాటాలు నిర్వహించే సాధించుకున్న హక్కులను నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడులు అమలు చేయడం అంటే కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టడమేనని విమర్శించారు తక్షణమే లేబర్ కోడ్ను రద్దుచేసి రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించి లేబర్ కోడ్ అమలను అడ్డుకుంటామని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు సిఐటియు నాయకులు సురేష్ కార్మికులు సాయిరాం వెంకటేష్ తిరుపతయ్య ముతేష్ నాగరాజు జోగారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## చిత్రలేఖనంలో విజయ దుందుభి మోగించిన కామవరపుకోట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్



ప్రజాభూమి – కామవరపుకోట

సృష్టి ఆర్ట్స్ అకాడమీ – ఒంగోలు వారు నిర్వహించిన నేషనల్ చిల్డ్రన్స్ యూత్ డ్రాయింగ్ కాంపిటీషన్లో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ కామవరపుకోట విద్యార్థినీ విద్యార్థులు " బాల చిత్రకళ "అవార్డు గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించినారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి, వి, ఎస్, గవర్రాజు తెలిపినారు. బహుమతులు విజేతలు "బాల చిత్రకళ" అవార్డు గోల్డ్ మెడల్ ఎం మీనాక్షి 9వ తరగతి "బాల చిత్రకళ" అవార్డు గోల్డ్ మెడల్ కె లాస్య 8వ తరగతి అలాగునే ఈ డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్నటువంటి మిగతా విద్యార్థిని విద్యార్థులకు ఎం, యశ్వంత్ రామిరెడ్డి, 7వ తరగతి, జి, అర్చన, 8వ తరగతి,బి, ధనరాజేశ్వరి 8వ తరగతి, బి శాంతకుమారి పదవ తరగతికి, మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. 'చిత్ర గురు అవార్డు' పాఠశాల డ్రాయింగ్ మాస్టారుకు, విద్యార్థినీ విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చి ఈ పోటీలకు ముందుకు నడిపించిన డ్రాయింగ్ మాస్టారు యం, డి, ఇర్షాద్ అహ్మద్ కు ప్రదానం చేయడం జరిగింది. ఈ రకంగా అవార్డులు సాధించిన పాఠశాల విద్యార్థులును మరియు డ్రాయింగ్ మాస్టరును పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి, వి, ఎస్, గవర్రాజు, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్, పి, గస్ బాబు.వి, ఎస్, ఆర్, మూర్తి. పాఠశాల సిబ్బంది సెక్రటరీ ఎన్ సత్యనారాయణ, జె మోహన్‌రావు, శివ కిషోర్, సుశీల, శ్యామల, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు పాఠశాల అభివృద్ధి కమిటీ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ వారు విజేతలను అభినందించారు.

## రోజురోజుకు పెరుగుతున్న ట్రాన్స్ఫారం దొంగతనాలు

కామవరపుకోట మండలంలో రాగి వైర్ల దొంగతనాలు పెరుగుదలపై ఆందోళన



ప్రజాభూమి, కామవరపుకోట

కామవరపుకోట మండలం తాడిచర్ల పంచాయతీ పరిధిలో ఇటీవల కాలంలో రాగి వైర్ల దొంగతనాలు వరుసగా జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ పసుమర్తి పార్థసారథి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు 30 మంది రైతుల మోటార్ల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ల నుండి రాగి వైర్లను దొంగలు తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ విషయం గురించి పలుమార్లు పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో రైతులు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పార్థసారథి పోలీసు విభాగాన్ని కోరారు. వ్యవసాయ పనులు ప్రారంభం అవడంతో రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం

ప్రజా భూమి ప్రతినిధి – పెదపాడు

దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఇది, పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ ఈనెల 24 నాటికి ,ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దావపశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ తడిపరి 48 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో కొన్ని ప్రాంతాలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు. కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్. మొందా తుఫాన్ నుంచి ఇప్పుడిప్పుడే కోరుకుంటున్న రైతులకు రానున్న తుఫాన్ ఎటువంటి విపత్తు కలగచేయు నందునని భయాందోళనకు గురవుతున్నారు.

## కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గం

- సిఐటియు కార్యదర్శి పిఎల్ఎస్ కుమారి
- కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం



కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయడాన్ని సీఐటీయూ పోలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.శనివారం మండలలో స్థానిక రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్మికులు నిరసన తెలిపి నాలుగు లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేశారు.కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గం అని సీఐటీయూ మండల కార్యదర్శి పి ఎల్ ఎస్ కుమారి, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కారం భాస్కర్ లు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికవర్గం పోరాడి కార్మిక హక్కులు సాధించుకున్నదని తెలిపారు.అనేక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న హక్కులను నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దుచేసి, రద్దుచేసిన కార్మిక చట్టాలను చట్టాలను పునరుద్ధరించాలని లేని పక్షంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ప్రాజెక్ట్ నాయకులు సత్యవేణి, మణి, దేవి మల్లీశ్వరి,తాజ్ సుల్తాన్, వరలక్ష్మి,కుబేర,పుష్ప, మల్లికా,భార్గవి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## గురుకుల పాఠశాల, హాస్టల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ సి హెచ్ నాగ రాణి పాలకొల్లు మండలంలోని పాలకొల్లు టౌన్ లో గల హాస్పటల్ మరియు బ్రాడీపేట బైపాస్ లో గల గురుకుల పాఠశాల మరియు హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో సంభాషించి మరియు వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థులని అక్కడ సౌ కార్యాలు గురించి అడిగి తెల్సు కున్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఈవీ ఎల్ఎల్వీ నారాయణ మరియు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆకుల సూరిబాబు మరియు మండల తాసిల్దార్ వై డి కిషోర్,ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమా మహేశ్వర రావు మండల విద్యాశాఖ అధికారులు వీరాస్వామీ, శర్మ పాల్గొన్నారు

## కృష్ణానది జలవివాదంపై జగన్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది

- జగన్ ఉనికి కాపాడు కునేందుకే ఆరోపణలు
- మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు



కృష్ణానది జలవివాదంలో ట్రిబ్యునల్ లో విఫలం అయ్యారని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఏపీ రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లోని ఆయన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఈ జలవివాదంపై ఏమి చేశావు, నీ హయాంలో మొత్తం నిర్వీర్యం చేశావని మంత్రి నిమ్మల రామానాయుడు ఫైర్ అయ్యారు. 2014లో ఏపీకి 512 టిఎంసి తెలంగాణకు 290 పి ఎం సి వచ్చేలా చంద్రబాబు రా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడిన చరిత్ర ఉందని అన్నారు. 2020లో ఎఫెక్స్ కౌన్సిల్ సమావేశంలో నిద్రపోయారా ప్రశ్నించారు. ఎందుకు మౌనంగా ఉండిపోయారని అని అన్నారు. గోదావరి జనాలు 80 టీఎంసీలు లో కర్ణాటక మహారాష్ట్రకు 35 టిఎంసి పోగా 45 టీఎంసీఓ నీటిని తెలంగాణ కి కే సి ఆర్ కోరినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదని జగన్ సమాధానం చెప్పాలని మంత్రి నిమ్మల డిమాండ్ చేశారు. 2014- 19 లో రాయలసీమ నీటి సరఫరా కోసం 12000 రూపాయలు ఖర్చు చేస్తే నీ హయాంలో కేవలంరూ.2000 మాత్రమే కోట్లు ఖర్చు చేసి రాయలసీమకు దగా చేసావని జగన్ ఉద్దేశించి అన్నారు.రూ.3870కోట్లు ఖర్చు చేసి చేసి 738 కిలోమీటర్లు హంద్రీనీవా జలాలను తీసుకెళ్లిన ఘనత మాదని మంత్రి అన్నారు. కేవలం ఉనికిని కాపాడుకోవడానికి జగన్ ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల విమర్శించారు. అసెంబ్లీకి రండి సమస్యలు చర్చిద్దాం.. అంతేగాని ఉత్తరాల సంస్కృతి వద్దని మంత్రి నిమ్మల మాజీ సీఎం జగన్కు హితవు పలికారు.

## విద్యార్థిని జోషితను అభినందించిన మమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబు



ప్రజాభూమి ప్రతినిధి – కాట్రేనికోన

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అసెంబ్లీలో జరగబోయే స్టూడెంట్ మాక్ అసెంబ్లీ లో పాల్గొనడానికి ఎంపిక అయిన పి లక్ష్మీవాడ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థిని యెలుమర్తి జోషిత ను మమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులు దాట్ల బుచ్చిరాజు శనివారం అభినందించి దుశ్శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని శిరిగిబత్తిన రాజ రాజేశ్వరి సీనియర్ ఉపాధ్యాయుడు ఎన్ సత్యనారాయణ సోషల్ ఉపాధ్యాయుడు ఆర్. వీరేంద్ర రాజారావు సెకండరీ గ్రేడ్ టీచర్ వై ప్రసాదరావు స్కూల్ యాజమాన్య కమిటీ ఛైర్మెన్ సత్తిరాజు మరియు మాజీ ఎంపీటీసీ చీకురుమెల్లి చక్రధర్ ,కొండేటి చినబాబు పాల్గొనడం జరిగింది.

## జెడ్పిటిసి సంపదరావుకు పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం కాలికి గాయమై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఉప్పలగుప్తం మండలం జెడ్పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావును శనివారం పలువురు వైసిపి నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు, వైసిపి నాయ కులు కుడుపూడి భరత్, పినిపే జయరాజ్, శాంతి భూషణ్,నక్కా సంపత్ కుమార్, నేల పూడి సుగంధ కుమార్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను, గంటా లక్ష్మీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ''లవ్ ఆల్ -సర్వ్ ఆల్'' సందేశం విశ్వవ్యాప్తం.. శాశ్వతం





## శ్రీ సత్యసాయి శత జయంతి మనందరికీ స్ఫూర్తిదాయకం కావాలి

## ప్రపంచ శాంతి కోసం కలిసి పని చేయాలి

## భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి అనంతపురము /శ్రీ సత్యసాయి జిల్లా

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో శనివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే ఉపరాష్ట్రపతిసిపి రాధాకృష్ణ కూడా సాయంత్రం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఉదయం పుట్టపర్తి చేరుకున్న రాష్ట్రపతికి ఎయిర్పోర్టులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్, సవితమ్మ, కందుల దుర్గేష్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపీలు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఇతర ఎమ్మెల్యేలు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాలుకు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అక్కడి శ్రీ సత్యసాయిబాబా వారి మహాసమాధిని దర్శించుకున్నారు. తర్వాత ప్రశాంతి నిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి బాబా సేవలను ఉటంకిస్తూ రాష్ట్రపతి భావోద్వేగ ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, సేవా సంస్థల అఖిలభారత అధ్యక్షులు నిమేష్ పాండే సహా ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి హిందీలో ప్రసంగించారు. లవ్ ఆల్.. సర్వ్ ఆల్ సందేశం విశ్వవ్యాప్తం శాశ్వతం అని అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువలను బాబా పాఠ్యాంశాలుగా నిలిపాన్నారు. క్యారెక్టర్ ఇస్ ది బెస్ట్ క్వాలి.. విద్యతో పాటు స్వభావ నిర్మాణం అత్యంత ముఖ్యమని రాష్ట్రపతి అన్నారు. దేశ అభివృద్ధిలో ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు, ఎన్జీవోలు, ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రేమ, సేవలు మన జీవితాల్లో ఆచరించే సంకల్పం చేద్దామని కోరారు. శ్రీ సత్యసాయి శత జయంతి మనందరికీ స్ఫూర్తిదాయకం కావాలని, ప్రపంచ శాంతి కోసం కలిసి పని చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.



## మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ల్యాబ్ ఇన్వెస్టిగేషన్ ధరల పట్టికను విడుదల

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యాలయం నందు ల్యాబ్ డివిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జనరల్ సెక్రెటరీ కాడిశెట్టి రామ్మోహన్ చేతుల మీదుగా ధరల పట్టిక ను విడుదల చేశారు. జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూధర్మవరం డివిజన్ సంబంధించిన అన్ని ల్యాబ్ లు ఈ ధరలు మాత్రమే తీసుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ కు త్వరలోనే ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కలగజేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోధర్మవరం డివిజన్ ప్రెసిడెంట్ అంజన్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ అశోక్ నాయక్, జనరల్ సెక్రెటరీ మనోహర్, సెక్రెటరీ రాజేష్ ,ట్రెజరర్ చరణ్ తేజ , ఆర్గనైజేషన్ సెక్రెటరీ కుళ్ళాయప్ప , జాయింట్ సెక్రెటరీ శ్యామ్, భరత్ ,పవన్,ఈసీమెంబెర్స్ , మహేశ్వరి, జ్యోతి ,చైతన్య జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున అబ్దుల్లా పాల్గొన్నారు.





## కసాపురం దేవస్థానంలో వెండి రథోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు: మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ను పురస్కరించుకొని వెండి రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల భరతనాట్య ప్రదర్శన:కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం అనంతపురం చెందిన నటరాజ నాట్య కళ నిలయం కు చెందిన చిన్నారులు భరతనాట్యాన్ని ప్రదర్శించారు. చిన్నారుల ఈ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.



## పట్టు రైతులకు ప్రోత్సహకాలు వెంటనే విడుదల చేయాలి

### -రైతు ఋణాలు మాఫీ చేసి... షెడ్ల నిర్మాణానికి 90 శాతం సబ్సిడి ఇవ్వాలి

### -రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ప్రోత్సాహకాలను విడుదల చేయాలని డిమాఃడ్ చేస్తూ పట్టు రైతు సంఘం అద్వర్యంలో శనివారం పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం ముందు అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టు రైతుల సమస్యలను పరిష్కారించాలని, వెంటనే ప్రోత్సాహకాలు విడుదల చేయాలని నినాదాలు చేశారు. అనంతరం హరితో పాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్.పి శ్రీనివాసులు, పట్టు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమ్ కుమార్, సిద్దారెడ్డిలు మాట్లాడుతూ, గత ప్రభుత్వం తో పాటు ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పట్టు రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టు రైతులకు పండించిన పట్టుకు ఎంఎస్ పి ధరలు నిర్ణయించాలని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. అయితే ఎంఎస్పీ ఇవ్వడానికి సాధ్యం కాదని చెప్పి పట్టు రైతులు పండించిన 19జి పట్టు రూ.50 ప్రోత్సాహకం అందిస్తామని జిఓను విడుదల చేయడంతో పాటు ప్రతి మూడు మాసాలకు ఒకసారి నిధులు విడుదల చేశారన్నారు. అయితే రాష్ట్రం విడిపోవడం, అనంతరం 2014-20 19 మధ్య కాలంలో ఏర్పడిన టిడిపి ప్రభుత్వం అంతంత మాత్రంగా ప్రోత్సాహకాలు విడుదల చేసిందన్నారు.

2019 ఎన్నికల సమయానికి రూ.4కోట్ల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందూపురంలో జరిగిన ఎన్నికల సభలో జగన్ మోహన్ రెడ్డి పట్టు రైతులను అన్ని విధాలా అదుకుంటామని, ఇస్తున్న ప్రోత్సాహకాలను రూ.50 నుంచి రూ.100 వరకు పెంచడంతో పాటు ఇతర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అయితే పట్టు రైతులకు గతంలో 90 శాతం సబ్సిడితో పట్టు రైతులకు ఇస్తున్న చంద్రికలు, ఇతర పరికరాలు ఇవ్వలేదన్నారు. దీంతో పాటు రైతులకు ఇస్తున్న స్పింకర్ల తో పాటు రేషం షెడ్డు నిర్మాణానికి ఇస్తున్న రూ.4లక్షలు సైతం ఇవ్వ లేదన్నారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్టు రైతులను అదుకొంటుందని రైతులు ఆశించారని, అయితే కూటమి సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బకాయి ఉన్న ప్రోత్సాహకాలను విడుదల చేసి పట్టు రైతులను, అదుకోవాలన్నారు. దీంతో పాటు షెడ్ల నిర్మాణానికి రూ.4 లక్షలు ప్రభుత్వం ఇస్తోందని, అయితే షెడ్డు నిర్మాణానికి రూ.16 లక్షల వరకు ఖర్చు అవుతోందని, 90 శాతం సబ్సిడితో షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని కోరారు. దీంతో పాటు పట్టు రైతులకు గతంలో ఇస్తున్న సబ్సిడిలన్ని ఇచ్చి అదుకోవాలన్నారు. రాష్ట్రంలో సబ్సిడిలు ఇవ్వక పోవడంతో ఇక్కడ పండించిన పట్టును రైతులు కర్నాటకకు తీసుకెళ్లి విక్రయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల రైతులకు అధిక భారంతో పాటు పట్టు రీలర్లకు పూర్తి స్థాయిలో పట్టుగూళ్లు లభించక ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం పట్టు రైతులకు ఇచ్చే రాయితీలు ఇచ్చి అదుకోవాలన్నారు. లేని పక్షంలో పట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాల చేస్తామన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిని ఏడికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రాలయానికి పూర్వవైభవం తీసుకువస్తాం

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్

ప్రజాభూమి,లేపాక్షి :

వీరభద్రాలయంలోని చిత్రకళకు పూర్వవైభవం తీసుకువస్తామని లేపాక్షి ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. శనివారం ఆలయం లోని పైకప్పుకు వేసిన తైలవర్ణ చిత్రాలను చైర్మన్ పరిశీలించారు. చిత్రాలు లేపాక్షి ఆలయానికి ప్రత్యేక ఆకర్షణను తీసుకువస్తున్నాయన్నారు. పర్యాటకులను అబ్బురపరిచే విధంగా తైలవరణ చిత్రాలు పురాణ,ఇతిహాస కథలను చెబుతున్నాయన్నారు. చిత్రకళకు పూర్వవైభవం తీసుకు రావడానికి కేంద్ర పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి నివేదికను తయారు చేస్తామన్నారు. శనివారం మధ్యాహ్నం లేపాక్షి ఆలయంలో పై కప్పుకు వేసిన చిత్రాలను గైడ్ విరూపణ సహకారంతో ఆరా తీశారు. ఏ చిత్రాలకు ఎలాంటి రంగులు వేయాలో, ఆ కాలానికి తగిన రంగులను ఎంపిక చేయాలన్నారు. నాట్యమండపం లోని వటపత్ర సాయి కృష్ణ, మహారాణి అలంకరణ, వీరన్న, విరూపన్న, గర్భాలయంలోని వీరభద్ర స్వామి చిత్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు చిత్రకళ మహాద్భుతంగా ఉందని వాటిని చక్కదిద్దాలని తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. చిత్రకళను తీర్చిదిద్దేందుకు అధికారులతో కలసి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్, పురావస్తు శాఖ సహాయకులు రాము, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే 50 వేలు ఆర్థిక సాయం

ప్రజాభూమి, లేపాక్షి :

లేపాక్షి మండల కేంద్రంలోని మహేష్ రాజు అనే యువకుడు శుక్రవారం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మృతి చెందారు. మహేష్ రాజు కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్సల నిమిత్తం అతనిని బెంగళూరు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సలు పొందుతూ మహేష్ రాజు మృతి చెందారు. ఈ విషయాన్ని లేపాక్షి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బాలకృష్ణ 50వేల రూపాయలను మృతుడి కుటుంబానికి మంజూరు చేశారు. శనివారం టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు సూర్య ప్రకాష్, సైఫుల్ల, మంజునాథ్, గంగిరెడ్డి, డైరీ శ్రీ రామప్ప, శివశంకర్ తదితరులు మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం వచ్చే విధంగా కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

